ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వనపర్తి
ఆదివారం 27, ఆగస్టు 2017, పేజీలు 20



చవితి సందర్భంగా భూలోకానికి వెళ్లడానికి ముస్తాబైన లంబోదరుడు తల్లిదండ్రుల వద్ద ఆశీర్వాదం కోసం వెళ్లాడు. వినాయకున్ని చూడగానే పార్వతీ పరమేశ్వరులు ప్రేమతో దగ్గరికి తీసుకొని భూలోక యానం చేస్తున్నావు.. జర జాగ్రత్త నాయనా అంటూ సలహాలు, సూచనలు ఇచ్చారు.

● వనపర్తి

గణేశా.. పయిలం నాయనా..

● భూలోక యానంపై పార్వతీపరమేశ్వరుల జాగ్రత్తలు

పార్వతీదేవి: భూలోక యానం అంటేనే భయమేస్తోంది... పయిలంగా వెళ్లిరా నాయనా.. కొత్తగా పెట్టిన ట్రాఫిక్ నిబంధనలతో తంటాలు పడతావు. భూలోకంలోని మానవులు ఏవో రసాయనాలు పూసిన వస్తువులతో, రక రకాల ఆకృతులతో ఎత్తైన నీ విగ్రహాలు తయారు చేసి ప్రతిష్ఠిస్తున్నారంట... ఆ రంగులు హాని కలిగిస్తాయంట జాగ్రత్త. భూలోకంలో ప్రస్తుతం గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి సోకే స్వైన్‌ఫ్లూ అనే వ్యాధి విజృంభిస్తోందట.. కనుక మీరు ముఖాలకు మాస్కులు ధరించండి అని ఇద్దరికీ గుడ్డలను అందించింది పార్వతీదేవి.

పరమేశ్వరుడు: కొత్త కొత్త ట్రాఫిక్ రూల్స్ పెట్టిండ్రు... తప్పకుండా తలకు శిరస్త్రాణం ఉండాలంట... ఎర్రలైట్ పడినప్పుడు ఆగకపోతే పాయింట్లు వేసి జరిమానా విధిస్తారంట. నేను శివరాత్రికి భూలోకం వెళ్లినప్పుడు నందీశ్వరుడికి హెల్మెట్ లేదని రక్షకభటులు ట్రాఫిక్‌లో నిలిపివేశారు. నా మెడలో ఉన్న నాగరాజు పడగెత్తడంతో వదిలిపెట్టారులే.. నీవు జాగ్రత్త సుమీ.

వినాయకుడు: ప్రతి ఏటా వెళ్లేది మామూలే కదా.. మన మూషిక వాహనంపై జాగ్రత్తగా వెళ్లొస్తాలే అంటూ పయనమయ్యాడు గణేషుడు.



2

వినాయక విగ్రహాల ఏర్పాటు చిత్రమాలిక మధ్యపేజీల్లో..

ఉమ్మడి జిల్లాకు కృష్ణా నీటి వాటాను తేల్చాలి

20

- పాలమూర్, రంగారెడ్డిని రెండు భాగాలుగా విభజించాలి
- నార్లాపూర్ నుంచి డిండికి నీటిని తరలించొద్దు
- రేపు మన నీరు, నిర్వాసితుల ధర్నాను జయప్రదం చేయండి
- ఎమ్మెల్యే చిన్నారెడ్డి, ఎండీ. జబ్బార్, జేపీసీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

రోడ్ల విస్తరణకు రూ. 287 కోట్లు

- నూతనంగా ప్రతిపాదనలు పంపిన రోడ్లు భవనాల శాఖ
- వంద అడుగులతో పట్టణంలోని ఐదు రహదారులు విస్తరణ
- నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణం కోసం డిజైన్లు
- గతంతో పోల్చితే తగ్గిన రోడ్ల నిడివి

3

వినాయక చవితి రోజు అపశ్రుతి

- విద్యుదాఘాతంతో ఇద్దరు విద్యార్థుల మృతి
- జొన్న కంకులకు వెళ్లి మృత్యు ఒడిలోకి
- పంటకు విద్యుత్ వైరు ఏర్పాటు చేసిన రైతు
- చూసుకోకుండా వెళ్లిన విద్యార్థులు
- మృతదేహాలను పరిశీలించిన నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నారెడ్డి
- కుటుంబ సభ్యులను పరామర్శించిన రావుల



7



విద్యుదాఘాతంతో మృతి చెందిన శ్రీకాంత్, కిషోర్

ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరి దుర్మరణం

కొత్త కొత్తగా..

- వంతెన నిర్మాణంతో కొత్త అందాన్నిస్తున్న ఊకశెట్టి వాగు
- 8.10 కోట్లతో నిర్మాణం
- తగ్గనున్న సమయాభారం, రవాణా ఖర్చులు
- మూడు తాలూకాల ప్రజలకు వారధి

3

వనపర్తి, దేవరకద్ర, మక్తల్ నియోజక వర్గాలమధ్యన ఊకశెట్టి వాగుపై వంతెన నిర్మాణం చివరి దశకు వచ్చింది. రామన్‌పాడు ప్రాజెక్టు నుంచి వచ్చే నీరు వాగు గుండా కృష్ణానది వైపు ప్రవహిస్తుంది. పామాపురం గ్రామ శివారులో ఉకశెట్టి వాగుపై చేపట్టిన వంతెన నిర్మాణం ఇరుపక్కల గ్రామాలకు కొత్త అందాన్నిస్తున్నది.



ఊకశెట్టి వాగులో నిర్మించిన బ్రిడ్జి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేస్తాం

● సురేష్, ఏపీవో



ఖిల్లాఘనపురం: నిర్దేశించిన హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేస్తామని ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటుతామని ఏపీవో సురేష్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

మండలంలో ఎన్ని నర్సరీలు ఉన్నాయి..? ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు..?

ఏపీవో: మొత్తం 19 డంపింగ్ యార్డులకు గాను, 8 గ్రామాల్లో నిర్మించాం. మరో 8 ప్రగతిలో ఉన్నాయి. అంతాయపల్లి, ఆగారం, తిరుమలాయపల్లిలో స్థల సేకరణ ఇబ్బందిగా ఉంది.

ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణాలు ఎంత వరకు వచ్చాయి..?

ఏపీవో: మొత్తం 3603 ఇంకుడు గుంతల నిర్మాణాలకు గాను, 1102 పూర్తి చేశాం. అలాగే 9080 మరుగుదొడ్ల నిర్మాణాలకు గాను 6554 మరుగుదొడ్లు నిర్మించాం. త్వరలోనే ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు పూర్తి చేస్తాం.

జాతీయ గ్రామ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండల వ్యాప్తంగా ఎంత మందికి పని కల్పించారు..?

ఏపీవో: మండల వ్యాప్తంగా 4463 కుటుంబాలకు ఈజీఎస్ పనులు కల్పించాం. అందులో 6622 మంది పనులకు హజరయ్యారు. మండల వ్యాప్తంగా లక్ష 93వేల 575 పనిదినాలు కల్పించాం.

విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

● అరుణ్‌కుమార్, టీఎస్‌యుటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి

లీడర్ వాయిస్



ఖిల్లాఘనపురం: ఏడు దశాబ్దాల స్వరాజ్యపాలనలో అందరికీ విద్యా అందని ద్రాక్షగా మిగిలిపోయింది. ప్రపంచ విద్యాభివృద్ధి సూచికల్లో భారతదేశం 131వ స్థానంలో కొట్టుమిట్టాడుతుంది. రాజ్యంగంలోని ఆర్థికల్ 45ద్వారా అందరికీ చదువు లక్ష్యం నెరవేరడం లేదని ఆర్టికల్ 21ఏను చేర్చి విద్యాహక్కు చట్టాన్ని 2010నుంచి అమలు చేస్తున్న అందరికీ చదువు అనేది మిథ్యగా మారింది. పాలకుల్లో రాజకీయ సంకల్పం, చిత్తశుద్ధి లోపించడం వల్ల వందశాతం అక్షరాస్యత సాదించడం లేదు. కొఠారి మిషన్ 1986లోనే జీడీపీలో 6శాతం, కేంద్ర బడ్జెట్‌లో 10శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం విద్యారంగానికి నిధులు కేటాయించాలని సిఫారస్ చేసింది. కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి 2017- 18 సంవత్సర బడ్జెట్‌లో కేంద్ర ప్రభు త్వం 3.71శాతం కేటాయించగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 8.4శాతం మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. విద్యాహక్కు చట్టం వచ్చి ఏడు సంవత్సరాలు గడిచినా 6 నుంచి 14 సంవత్సరాల బడీడు పిల్లలు దాదాపు కోటి మందికి పైగా దేశంలో బడిబయటనే ఉన్నారని ఆర్‌టీఈ ఫోరం సర్వేలో తేలింది.

- నిధులు పెంచకపోవడం వల్ల ఉపాధ్యాయ నియమకాలు లేవు.
- డిజిటల్, కంప్యూటర్, స్మార్ట్ తరగతుల ఊసేలేదు. మధ్యాహ్న భోజనానికి ఇచ్చి నిధులతో పౌష్టికాహారం విద్యార్థులకు అందడం లేదు.
- పాఠశాలలో స్వీపర్లు, అటెండర్లు నియామకాలు భర్తీ చేయడం లేదు.
- ప్రాథమిక పాఠశాలలో కేజీ తరగతులు లేవు.
- విద్యారంగానికి కేంద్రం 10శాతం, రాష్ట్రం 30శాతం, బడ్జెట్‌ను కేటాయించాలి.
- ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను గురుకులాలుగా మార్చాలి.
- ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం తరగతులు ప్రారంభించాలి.
- విద్యారంగానికి నిధులు పెంచి ప్రభుత్వ పాఠశాలల ను బలోపేతం చేయాలి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో దోపిడీని అరికట్టాలి.

గణేశా జర పయిలం నాయనా...

● భూలోక యానంపై పార్వతీపరమేశ్వరుల జాగ్రత్తలు

అది కైలాసంలో పార్వతీదేవి మందిరం... చవితి సందర్భంగా భూలోకానికి వెళ్లడానికి ముస్తాబైన లంబోదరుడు తల్లి ఆశీర్వాదం తీసుకోవడానికి వచ్చాడు. వినాయకున్ని చూడగానే పార్వతీదేవి ప్రేమతో దగ్గరికి తీసుకొని భూలోక యానం అంటేనే భయమేస్తోంది... పయిలంగా వెళ్లిరా నాయనా అంటూ జాగ్రత్తలు చెప్తోంది. ప్రతి ఏటా వెళ్లేది మామూలే కద మాతా మన మూషిక వాహనంపై జాగ్రత్తగా వెళ్లొస్తాలే అన్నాడు గణేషుడు.

- వనపర్తి

భూలోక ప్రయాణం కోసం గడప లోపలికి బయటికి తిరుగుతున్న మూషికం అక్కడికి వచ్చి జగన్మాతా యువరాజాను క్షేమంగా తీసుకుపోయి వచ్చెద అని నమ్మబలికాడు. నీ సామర్థ్యంపై మాకు నమ్మకం ఉంది మూషికా... కానీ నా భయం అంతా అక్కడ కొత్తగా పెట్టిన ట్రాఫిక్ నిబంధనాల గురించే అంది పార్వతీదేవి. మాతా అవన్నీ మన మూషికానికి ఎరుకే.. ట్రాఫిక్‌లో ఎట్ల పోవాలే అన్నది వాడికి వెన్నతో పెట్టిన విద్య అన్నాడు వినాయకుడు. అప్పడే అక్కడికి వచ్చిన పరమశివుడు మాట్లాడుతూ... పుత్రా ఇప్పుడు భూలోకంలో కొత్త కొత్త ట్రాఫిక్ రూల్స్ పెట్టింట్రు... తప్పకుండా తలకు శిరస్రాణం ఉండాలంట... ఎర్రలైట్ పడినపుడు ఆగకపోతే పాయింట్లు వేసి జరిమానా విధిస్తారంట అని అన్నాడు. తండ్రీ... నేను ఎప్పుడూ కిరీటం ధరిస్తూ ఉంటాను కదా... ఇక ట్రాఫిక్ అంటావా.. ఎర్రలైటు పడినా మన మూషికానికి భాగ్యనగరంలో ప్రతి గల్లీ ఎరుకనే.. క్షణాల్లో తీసుకుపోగలడు అన్నాడు వినాయకుడు. అదికాదు పుత్రా.. నీకు శిరణాస్త్రం ఉంటే చాలదు మన వాహనాలు జీవంతో ఉన్నవి కనుక వాటికి కూడా హెల్మెట్ ఉండాలంట... నేను శివరాత్రికి భూలోకం వెళ్లినప్పుడు నందీశ్వరుడికి హెల్మెట్ లేదని రక్షకభటులు ట్రాఫిక్‌లో నిలిపి వేశారు. నా మెడలో ఉన్న నాగరాజు పడగెత్తడంతో వదిలిపెట్టారులే.. అది వేరే విషయం... కానీ మీరు అన్ని జాగ్రత్తలు తీసుకోండి అని సెలవిచ్చాడు పరమశివుడు. అంతలో నాయనా లంబోదరా ఇంద ఈ ఉండ్రాళ్లపాయసం తాగి, నాలుగు కుడుములు ఆరగించు అంది పార్వతీదేవి. జగన్మాతా భూలోకంలో రకరకాల పిండి వంటలు నైవేద్యంగా పెడతారు.. మాకు అవి తినే సరికే భక్తాయాసం వస్తుంది అన్నాడు మూషికుడు. ఆ నాకు తెలుసు మూషికా... కానీ ఆ మానవులు పూజలు చేసి మీకు నైవేద్యం పెట్టేసరికి మధ్యాహ్నం దాటుతుంది. మన గణేషుడు క్షుద్బాధ తట్టుకోలేడు నాయనా... కొంతయినా భుజించండి అంది పార్వతిదేవి. అలాగే భూలోకంలోని మానవులు ఏవో రసాయనాలు పూసిన వస్తువులతో, రక రకాల ఆకృతులతో ఎత్తైన నీ విగ్రహాలు తయారు చేసి ప్రతిష్ఠిస్తున్నారంట... ఆ రంగులు హానీ కలిగిస్తాయంట జాగ్రత్తగా ఉండండి అంది కుమారుడితో. అవును మాతా ఇటీవల ఈ మానవులు పోటాపోటీగా పీవోపీ అనే పర్యావరణానికి హానీ కల్పించే పదార్థంతో నా ప్రతిమలు తయారు చేస్తున్నారు. వాటినుంచి వచ్చే వాసనలు భరించలేనివిగా ఉన్నాయి. నవరాత్రుల తర్వాత ఆ విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేస్తే ఆ నీరంతా కలుషితం అవుతోంది. ఇప్పటికే భాగ్యనగరంలోని హుస్సేన్‌సాగర్ జలాలు మొత్తం కలుషితం అయ్యాయి. దీనివల్ల ఆ మానవులకే ఎక్కువగా నష్టం వాటిల్లుతోంది. గతంలో పరిశుభ్రమైన మట్టితో తయారు చేసే విగ్రహాలు చూడముచ్చటగా ఉండడంతో పాటు మంచి మట్టి వాసన ఉండేది అన్నాడు వినాయకుడు. అవును పుత్రా దేవీ నవరాత్రి ఉత్సవాలలో కూడా నా ప్రతిమలను నీవు చెప్పిన పీవోపీ పదార్థంతోనే చేయిస్తున్నారు. ఆ రంగుల నుంచి వెలువడే ఘాటైన వాసనను భరించలేక పోతున్నాం అంది పార్వతీదేవి.



ఇక నుంచి మట్టితో చేసిన గణపతి ప్రతిమలనే ప్రతిష్ఠించమని ఈ పర్యాయం ఆ మానవులకు గట్టిగా చెప్పి వస్తానమ్మా... ఇప్పటికే కొందరు స్వచ్ఛంద సంస్థల వారు మట్టి ప్రతిమలపై అవగాహణ కల్పిస్తున్నారు అన్నాడు లంబోదరుడు. అంతలో జగన్మాతా ఇప్పటికే ఆలస్యం అయింది సమయం 12 కావొస్తుంది.. మేము బయలు దేరతాం అన్నాడు మూషికుడు. సరే వెళ్లిరండి.. కానీ మరో ముఖ్య విషయం మర్చిపోయా.. భూలోకంలో ప్రస్తుతం గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి సోకే స్వైన్‌ఫ్లూ అనే వ్యాధి విజృంభిస్తోందట.. కనుక మీరు ముఖాలకు మాస్కులు ధరించండి అని ఇద్దరికీ గుడ్డలను అందించింది పార్వతీదేవి. మాతా నేను ముఖం కనిపించకుండా గుడ్డ కట్టుకుంచే భక్తులు పూజలెలా చేస్తారు అన్నాడు గణేషుడు. అలా అయితే నీవు గాలి పీల్చుకొనే తొండానికి మాత్రం మాస్క్ ధరించు అని సూచించింది జగన్మాత. సరే అమ్మా మేము క్షేమంగా వెళ్లొస్తాం కానీ నీవు ఎలాంటి దిగులు పెట్టుకోవద్దు అని మూషికంపై స్వారీ చేస్తూ భూలోకానికి బయలుదేరాడు వినాయకుడు.

కోరిన కోరికలు తీర్చే లక్ష్మీనరసింహ్మా యోగానంద సద్గురు

ఆధ్యాత్మికం


ఖిల్లాఘనపురం: కోరిన కోరికలు తీర్చే లక్ష్మి నర భక్తుల కోరిన కోరికలు తీర్చే శ్రీలక్ష్మి నరసింహ్మా యోగానంద సద్గురు స్వామి అని భక్తుల విశ్వాసం.

ఆలయ చరిత్ర

శ్రీలక్ష్మి నరసింహ్మా యోగానంద సద్దురు స్వామి శ్రీశైలం దగ్గరలో ఉన్న ఉమ్మడి వరం నుంచి గత 119 సంవత్సరాల కిందట ఘనపురం మండలం సోళీపురం గ్రామంలోకి వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని జీవసమాధి అయ్యాడు. అప్పటి వనపర్తి సంస్థానాదీషులైన రాణి శంకరమ్మకు వివాహం జరిగి సంతానం కలగకపోవడంతో సోళీపూర్‌లో కొలువైన శ్రీలక్ష్మినరసింహ్మా యోగనంద సద్గురు స్వామిని దర్శించి వేడుకున్నారు. ఆమెకు రాందేవ్ రావ్, కృష్ణదేవరావ్‌ల సంతానం కలిగింది. ఇక్కడి నుంచి స్వామివారు మన్నెంకొండ చేరుకొని బాలుని రూపంలో వచ్చి స్వామి పెట్టిన వెండి గిన్నెలో పాలను తాగించారు. స్వామివారు ఘనపురం దేశ్‌పాండియా రాంచందర్‌రావ్ గృహంలో ఉండి నిద్రించేవాడు. గుజరాత్‌లోని శ్రీరంగంలో ధేరుకు శిల ఊడిపోగ చిటికెన వేలు పెట్టి తేరును కాపాడారు. 119 సంవత్సరాల క్రితం జీవసమాధి అయిన స్వామి వారిని భక్తులు నిత్యం దర్శించుకుంటారు. దీర్ఘకాల రోగస్తులు, సంతానం కానీ వారు, వివాహం కానీ వారు ఇక్కడికి చేరుకొని మొక్కుకుంటే సమస్యలు తొలుగుతాయని ఆలయ దర్మకర్తలు చెబుతున్నారు. 119 సంవత్సరాల నుంచి ప్రతి చైత్రశుద్ధ పౌర్ణమి నుంచి సప్తమి షష్టి రోజున మధ్యాహ్నం పాదుక పైజ, దీనిలో భాగంగా వృషభ రాజుల చేత బండలాగుడు పోటీలు నిర్మాహణ, రాత్రి మంగళవాయిద్యాలతో రథోత్సవం నిర్వహిస్తారు. అలాగే ప్రతి శ్రావణ మాసంలో 41రోజులు ఏకాదశి రుద్రాభిషేకం ఆశాడ బహుళ ఏకాదశి సప్తాహం, శ్రావణ శుద్ధ పౌర్ణమి బాలక్రిష్ణ గారి సప్తాహం నిర్వహిస్తారు. ఇక్కడ ప్రతిఏటా శ్రీకృష్ణజన్మాష్టమి, సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం నిర్వహన, శ్రీసచ్చిదానంద జానకాంబగారి 75 సంవత్సరం సందర్భంగా ఫిబ్రవరిలో 11రోజుల పాటు రోజుకి 11వేల దీపాల చొప్పున లక్ష దీపార్చన నిర్వహించి అన్నదానం నిర్వహిస్తారు.



సోళీపూర్‌లోని శ్రీలక్ష్మీ నర్సింహ ఆలయం



ఆలయంలోని మూలవిరాట్

గ్రామంలోని ప్రజల సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ప్రతి నిత్యం ధూపదీప నైవేద్యం



స్వామివారు చాలా మహిమాన్వితుడు. కోరిన కోరికలు తీర్చే ఆపద్బాంధవుడు ఇక్కడ ప్రతి నిత్యం దీపదూప నైవేద్యంతో పాటు ప్రతిరోజు భజనలు నిర్వహిస్తాం. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఆలయం ఉంది. గోషాలకు అదనపు గదులు అవసరం.

- జ్యోషి వెంకటేశ్వర శాస్త్రి, ఆలయ ధర్మకర్త

ఆంధ్రజ్యోతి ఎఫెక్టు...

సూగూరులో అలుగు మరమ్మతులు...

పెబ్బేరురూరల్: మండల పరిధిలోని సూగూరు గ్రామంలో నల్ల చెరువు అలుగును కొంతమంది రైతులు గండి కొట్టడంతో చెరువు నీరు వృథా పోతుంది. ఈ విషయాన్ని ఆంధ్రజ్యోతిలో వరస కథనాలు రావడంతో అధికారులు, పోలీసులు స్పందించారు. అయితే నీరు వృథాగా పారుతున్న అధికారులు స్పందించకపోవడంతో ఈ నెల 23న చెరువు నీరు ఏటిపాలు అనే వార్త ఆంధ్రజ్యోతి దిన పత్రికలోరావడంతో అధికారులు స్పందించి 24న అలుగు తాత్కాలిక మరమ్మత్తులుచేశారు. ఈ పనులను గ్రామ సర్పంచX రాజశేఖర్‌గౌడ్, వీఆర్ వో పరమేష్‌లు పరిశీలించారు.



సూగూరు అలుగుకు తాత్కాలిక మరమ్మతులు చేసిన దృశ్యం

రోడ్ల విస్తరణకు రూ. 287 కోట్లు

- నూతనంగా ప్రతిపాదనలు పంపిన రోడ్లు భవనాల శాఖ
- వంద అడుగులతో పట్టణంలోని ఐదు రహదారులు విస్తరణ

వనపర్తి: జిల్లా కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్ల విస్తరణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిన సంగతి విదితమే. దీనికి సంబంధించి జీవో 172ను మున్సిపల్ శాఖ జూన్ 17వ తేదీన విడుదల చేసింది. అయితే రోడ్లు భవనాల శాఖ రోడ్ల విస్తరణ నైసర్గిక స్వరూపాన్ని కొత్తగా రూపొందించి రూ. 287 కోట్ల నిధులు మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వానికి తాజా ప్రతిపాదనలు పంపించారు. వనపర్తి పట్టణం రోడ్ల విస్తరణ పనులకు ఆమోదం తెలుపుతూ మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్ జీవో నెం. 172 విడుదల చేసి రెండు నెలలు దాటినా పనుల గురించి ఊసే ఎత్తడం లేదని ప్రజలు భావిస్తున్న తరుణంలో ఆర్‌అండ్‌బీ శాఖ కొత్త ప్రతిపాదనలు పంపించడం విశేషం.

మారిన ప్రతిపాదనలు....

రోడ్ల విస్తరణ కోసం గతంలో ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలు సవరించి నూతన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించారు. పట్టణంలో రోడ్ల విస్తరణ రెండున్నర దశాబ్దాల నుంచి ఇప్పుడూ, అప్పుడూ అంటు వాయిదాలు పడుతూ వచ్చింది. ఒక వైపు పెద్ద పట్టణం, జిల్లా కేంద్రం, అత్యధిక విద్యా సంస్థలున్న వనపర్తిలో ఇన్నాళ్ళు ఇరుకైన రోడ్లతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మరో వైపు ఇరుకు రోడ్లు.. వాహనాల రద్దీ వల్ల పలు ప్రమాదాలు చోటు చేసుకొని కొందరు ప్రాణాలు కోల్పోయారు. ఈ తరుణంలో 2016లో మున్సిపల్ కౌన్సిల్ ఒక్క అడుగు ముందుకేసి వనపర్తి పట్టణం నుంచి వెళ్లే ఐదు ఆర్‌అండ్‌బీ రోడ్లను వంద అడుగుల చొప్పున విస్తరించాలని ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించారు. అలాగే ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బీ శాఖ జిల్లా కేంద్రం నుంచి అయిదు ప్రధాన రహదారులను విస్తరించడానికి అప్పట్లో రూ. 204 కోట్ల నిధులు అవసరమని నివేదికను అందజేశారు. అయితే రోడ్ల వెడల్పుకు ప్రభుత్వం జీవో జారీ చేసిన తర్వాత ఆర్‌అండ్‌బీ శాఖ తాజాగా రూపొందించిన ప్రతిపాదనలలో రోడ్ల నిడివి తగ్గడంతో పాటు వ్యయం పెరిగి రూ. 287 కోట్లకు చేరుకుంది.

వంద అడుగులతో రహదారి విస్తరణ......

ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాలమైన వనపర్తి పట్టణంలో వంద అడుగుల విస్తీర్ణంలో రోడ్లను నిర్మించాలని ఆర్‌ఆండ్‌బీ శాఖ వారు ప్రణాళికలను సిద్ధం చేశారు. రూ. 287 కోట్లతో వనపర్తి పట్టణం నడిబొడ్డు నుంచి ఐదు ఆర్‌ఆండ్‌బీ రోడ్లను విస్తరించాలని దీనిలో చేర్చారు. పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న 0/0 కిలోమీటర్ నుంచి పెబ్బేరు వైపు 3/2 కిలోమీటర్ల వరకు రోడ్డు నిర్మాణం కోసం రూ. 75 కోట్లు, పాన్‌గల్ వైపు 4/2 వరకు రూ. 61 కోట్లు, కొత్తకోట వైపు 1/6 కి„మీ రూ. 35.50 కోట్లు, జడ్చర్ల వైపు 4.2 కి„మీ డిగ్రీ కళాశాల వరకు రూ. 86 కోట్లు, ఖిల్లాఘనపురం వైపు 1/6 కి„మీ వరకు రూ. 29.50 కోట్లు మొత్తం కలిపి 287 కోట్లు అవసరమని ఆర్‌ఆండ్‌బీ శాఖ వారు ప్రభుత్వానికి నూతనంగా ఇచ్చిన నివేదికలో ప్రతిపాదించారు.

ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవు...

● నాగేశ్వర్‌రావు, ఆర్‌ఆండ్‌బీ జిల్లా అధికారి



ప్రభుత్వానికి రోడ్ల విస్తరణపై మేము తాజాగా అందజేసిన ప్రణాళిక ప్రకారం వనపర్తి పట్టణంలో రోడ్లు నిర్మిస్తే రానున్న 50 ఏళ్ల వరకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవు. ప్రయాణాలకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకావు. తాజాగా పంపిన ప్రతిపాదనలో రోడ్ల నిడివి కొంత తగ్గింది. అయితే రూ. 287 కోట్లు ఖర్చు అవుతాయని అంచనా పంపించాం. ఆ నిధులు ప్రభుత్వం మంజూరు చేసిన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణం కోసం డిజైన్లు...

వనపర్తి పట్టణంలో మునుముందు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా నాలుగు లేన్ల రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. దీనిపై ఇదివరకే ఆర్‌అండ్‌బీ ప్లానింగ్ మ్యాప్‌ను రూపొందించింది. రోడ్డు సెంటర్ నుంచి ఇరువైపులా 50 అడుగుల చొప్పున వంద అడుగుల రోడ్డును నిర్మించనున్నారు. మధ్యలో నాలుగున్నర అడుగుల డివైడర్, సెంటర్ లైటింగ్ ఏర్పాటు, ఇక ఇరువైపులా 29 అడుగుల బీటీ రోడ్డు నిర్మాణం, ఆ తర్వాత 14 అడుగులలో యూటిలిటీ పైపులైన్ వేసి అన్ని కేబుల్ సర్వీసులను వాటిలో ఏర్పాటు చేస్తారు. ఇక మరో ఐదు అడుగులలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సీసీతో నిర్మిస్తారు. ఎన్నో ఏళ్లకు రోడ్ల విస్తరణకు మోక్షం లభిస్తుండడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కొత్త కొత్తగా..

- వంతెన నిర్మాణంతో కొత్త అందాన్నిస్తున్న ఊకశెట్టి వాగు
- 8.10 కోట్లతో నిర్మాణం
- తగ్గనున్న సమయాభారం, రవాణా ఖర్చులు
- మూడు తాలూకాల ప్రజలకు వారధి

కొత్తకోట: మండలంలోని ఊకశెట్టి వాగుపై పామాపురం గ్రామ శివారులో చేపట్టిన వంతెన నిర్మాణం ఇరుపక్కల గ్రామాల ప్రజలకు కొత్త అందానిస్తున్నది. వనపర్తి, దేవరకద్ర, మక్తల్ నియోజక వర్గాల మధ్యన ఊకశెట్టి రామన్‌పాడు ప్రాజెక్ట్‌నుంచి వచ్చే నీరు వాగు గుండా కృష్ణానది వైపు ప్రవహిస్తుంది. సమీప గ్రామాలైన ఇటు కొత్తకోట మండల గ్రామాలు పామాపురం, రామకృష్ణాపూర్, అప్పరా ల, పెబ్బేరు మండల గ్రామాలు శాఖాపురం, రాంపురం, అటు ఆత్మకూర్ మండల గ్రామాలు వీరరాఘవపురం, రేచింతల, ఆరేపల్లి, తిప్పడంపల్లి, కత్తెపల్లి, తూంపల్లి ఉన్నాయి. వ్యవసాయ పనుల నిమి త్తం అక్కడి ప్రజలు ఇక్కడకు, ఇక్కడి ప్రజలు అక్కడకు వెళ్తుంటారు. ఈ సందర్భంలో వాగు నీటిలో రైతులు, కూలీల కష్టాలు, ఇబ్బందులు ఎక్కువగా ఉండేవి. అలాగే వివాహ, శుభకార్యాలు, మా ర్కెట్, ఆసుపత్రి, విద్య, ఉద్యోగ విధులకు వెళ్లా లంటే ఆత్మకూర్ మండలాల గ్రామాల ప్రజలు మద నాపురం, కొత్తకోట మీదుగా హైదరాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి, తదితర పట్టణాలకు వెళ్లాల్సి ఉంది. పెబ్బేర్, కొత్తకోట మండలాల గ్రామాల ప్రజలు మదనాపురం, ఆత్మకూర్ మీదుగా వెళ్తున్నారు.

రూ.8 కోట్ల 10లక్షలతో బ్రిడ్జి నిర్మాణం

గత కొంత కాలంగా ఎన్నికల నినాదంగా ఉన్న ఊకశెట్టి వాగు వంతెన నిర్మాణం తెలంగాణ వచ్చాక దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వేంకటేశ్వర్ రెడ్డి, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం వెంటనే అంచనాలకు తగ్గట్లుగా 8 కోట్ల 10లక్షలు మంజూరు చేశారు. అనంతరం టెండర్లు నిర్వహించి వాగులో బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టారు. నేడు పనులు చివరి దశలో ఉన్నాయి. ఈ వంతెన పూర్తి అయితే మూడు తాలూకా ప్రజలకు సమయ భారం, రవాణ ఖర్చులు తగ్గంతో పాటు వాగు ఇరు వైపు గ్రామాల ప్రజల సంబంధాలు మరింత పెరిగే ఆవకాశం ఉంటుంది.

రోడ్డు నిర్మాణాలకు మూడు కోట్లు మంజూరు

ఊకశెట్టి వాగులో నిర్మించిన వంతెన నుంచి ఇటు పామాపురం అటు వీరరాఘవపురం గ్రామాల వరకు రోడ్డు ని ర్మాణం కోసం ప్ర భుత్వం మూడు కోట్లు మంజూరు చేసింది. చివరి దశలో ఉన్న బ్రిడ్జి పనులు పూర్తి అ యిన వెంటనే రో డ్డు పనులు చేపట్టే అవకాశం ఉం దని తెలుస్తోంది. రోడ్డు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత ప్రజల 60 ఏళ్ల కల సాకారం అవుతుంది. అలాగే యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

సింగిరెడ్డి, ఆల చొరవతోనే.....

● గోవిందు నాయుడు, పామాపురం

ఊకశెట్టి వాగులో వం తెన లేకపోవడంతో ఇరు వైపుల గ్రామాల ప్రజలు చాలా కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాగు పారుతున్నప్పుడు ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని దాటేవారు. ఓ వృద్ధురాలు నీటి ప్రవాహానికి కో ట్టుకపోయిన సంఘటన ఈ ప్రాంత ప్రజలను కలిచి వేసింది. టీఆర్‌ఎస్ ప్రభు త్వం వచ్చాక ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వేంకటేశ్వర్ రెడ్డి నిధులు మంజూరు చే ం ు ు ం చే ం ద ు కు చొరవ చూపారు.

లిటిల్‌బడ్స్ హైస్కూల్‌లో టీకా కార్యక్రమం

వనపర్తి విద్యావిభాగం: పట్టణంలోని లిటిల్‌బడ్స్ హైస్కూల్‌లో శనివారం టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు గూలం హుస్సెన్ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల మద్య వయస్సు గల చిన్నారులకు తట్టు, రుబెల్లా టీకా వేయించాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనియమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్, నరేందర్, హరిష, అమిర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

గోపాల్‌పేట: క్షనికావేశంతో ఓ వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నసంఘటన మండలంలోని ఏదుట్ల గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సత్యం (40) ఏ పని చేయకుండా రోజు తాగుతూతిరిగుతు ఉండేవాడు. భార్యశాంతమ్మ తాగుడు మానేయాలని ఎంత చెప్పినా వినకుండా మద్యానికి బానిస అయ్యాడు. రోజులాగే భార్య మందలించింది. దీంతో నన్నే అడుగుతావాని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై సైదులు తెలిపారు.

కేసీఆర్‌కు హిట్లర్ అవార్డు ఇవ్వాలి

● వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్

నాగర్‌కర్నూల్ టౌన్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతు అవార్డుకు బదులుగా హిట్లర్ అవార్డు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ ఏద్దేవా చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సుమారుగా 3500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా సీఎం కేసీఆర్ ఏ ఒక్కరిని పరమార్శించిన పాపాన పోలేదని అన్నారు. రైతులు, కూలీలు, విద్యార్థులు ప్రజా సమస్యలపై గళమెత్తిన గొంతులకు తెలంగాణ ద్రోహులుగా ముద్రలు వేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడానికి వేదికగా ఉన్న ఇందిరాపార్కు ధర్నా చౌక్‌ను ఎత్తి వేసి టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం గొంతు నొక్కిందని అన్నారు. గత వేసవిలో పని చేసిన ఉపాధి హామీ కూలీలకు డబ్బులు ఇప్పటికి చెల్లించక పోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఉపాధిహామీ పథకానికి సంబంధించిన 2000 వేల కోట్ల నిధులు మిషన్ కాకతీయ పథకానికి మళ్లించి ఉపాధి కూలీల పొట్టను కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వీడి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్, లాలు, మల్లయ్య, హైమద్, శివయ్య, నాగరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గణపతికి 101 కిలోల లడ్డూ వితరణ



లడ్డూను సమర్పిస్తున్న దాత ఏఆర్ యాదవ్

పదర: మండల కేంద్రంలోని వివేకానంద కాలనీలో ప్రతిష్ఠించిన గణపతికి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఏఆర్ యాదవ్ 101 కిలోల లడ్డూను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదర గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తే 101 కిలోల లడ్డూను అందిస్తానని మొక్కుకున్నానని, విఘ్నేశ్వరుడు దయతలచి పదర గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించేలా చేశాడని మొక్కు తీర్చినందుకు లడ్డును వితరణ చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీవారికి జోడు పంచెలు సమర్పించడం

తెలంగాణకే గర్వకారణం

● శ్రీవారి సేవకులు పెద్దికోట్ల వెంకటేశ్వర్లు



జోడు పంచెల పూజలో పాల్గొన్న శ్రీవారి సేవకులు

పెబ్బేరు: కలియుగ దైవం అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు వెంకటేశ్వరస్వామికి జోడు పంచెలు సమర్పించడం తెలంగాణకే గర్వకారణమని హిందూధర్మ ప్రచార పరిషత్, శ్రీవారి సేవకులు పెద్దికోట్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా గద్వాల నుంచి 350 ఏళ్లుగా శ్రీవారికి జోడు పంచెలు సంస్థానం నుంచి సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా ఈ ఏడాది 40 రోజులుగా నిష్టతో గోవింద నామస్మరణతో తయారు చేసిన జోడు పంచెలు శుక్రవారం గద్వాలలో పూజల అనంతరం తిరుమలకు తరలించినట్లు తెలిపారు. స్వామి వారికి సమర్పించిన జోడు పంచెలు దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదటి రోజు మూల విరాట్‌కు తొడుగుతారని తెలిపారు. స్వామికి సమర్పించిన జోడు పంచెలను తాకడంఅదృష్టంగా బావిస్తున్నట్లు చెప్పారు. జోడ్డుపంచెలు తయారు చేసిన మహంకాళి కరుణాకర్ బృందాన్ని వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు సన్మానించారు.

సంఘటితమై పోరాడితేనే జిల్లాకు సాగునీరు

● రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

గద్వాలటౌన్: సాగునీటి కేటాయింపుల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడమే కాదు, సంఘటితమై పోరాడితోనే తగిన న్యాయం జరుగుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. పాలమూరు అధ్యాయన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని టీఎన్‌జీవో భవన్ లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మిక, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. తొలుత మాట్లాడిన పాలమూరు అధ్యయన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవాచారి రంగారెడ్డి పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని రెండు దశలుగా చేపట్టామన్నారు. వరదనీటి ఆధారంగా ఉమ్మడి జిల్లాలో గతంలో ఆమోదం లభించిన ప్రాజెక్టులను టీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చిన రీతిలో ఆకృతులు మార్చుతూ గందరగోళానికి తెర తీసిందన్నారు. ఈ క్రమంలో నీటి వాటా కోసం రైతులు ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. కాంగ్రెస్ నాయకుడు గడ్డం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టులపై ప్రభుత్వానికి స్పష్టత కరువైందన్నారు. పైగా ప్రశ్నించిన ప్రధాన ప్రతిపక్షాన్ని ప్రాజెక్టులకు అడ్డుపడుతుందంటూ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పట్ల చిత్తశుద్ధి చూపకుండా మాయమాటలు చెపుతూ కాలం వెళ్లదీస్తుందని ఆరోపించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏవైనా ప్రజా సమస్యల పరిష్కారమే ఏజెండాగా పనిచేస్తున్న ప్రజాసంఘాలు, ప్రొఫెసర్లకు రాజకీయ వివక్షను అంటగట్టడం ప్రభుత్వ దివాళా కోరుతనమన్నారు. కాగా పీఏవీ నిర్వహించతలపెట్టిన ఆందోళనలో రైతులు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే లా కృషి చేయాలని నిర్ణయించారు. సమావేశంలో ఎక్బాల్‌పాష, ప్రభాకర్, గోపాల్, గోపాల్‌రావు, పటేల్ ప్రభాకర్, వీవీ నర్సింహ, మున్నాభాషా, అతికూర్‌రహిమాన్, రాములు, బాలగోపాల్‌రెడ్డి, దామోదర్‌నాథ్, నాగర్‌దొడ్డి వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవాచారి

టీడీపీ ఆవిర్భావంతోనే తెలుగు ప్రజలకు స్వాతంత్ర్యం

● త్వరలోనే కార్యకర్తలకు శిక్షణ తరగతులు
● టీ టీడీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బక్కని నర్సింహులు

కల్వకుర్తిఅర్బన్: టీడీపీ ఆవిర్భావంతోనే తెలుగు ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని టీటీడీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బక్కని నర్సింహులు తెలిపారు. ఎన్ టీ రామారావు స్థాపించిన టీడీపీని, ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు నడుం బిగించాలని కోరారు. కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో టీటీడీపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం మండలాధ్యక్షుడు బ్రహ్మం అధ్యక్షతన జరిగింది. సమావేశంలో బక్కని నర్సింహులు మాట్లాడుతూ... టీడీపీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి ప్రజలకు స్వేచ్ఛా వాయువులను అందించిన ఘనత ఎన్టీఆర్‌దేనని పేర్కొన్నారు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు, త్వరలోనే టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి లోకేష్ సారథ్యంలో పాలమూరు జిల్లాలో టీడీపీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే రూ.67లక్షలు పార్టీ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి సింగం బాలస్వామిగౌడ్, టీడీపీ సీనియర్ నేత మోపతయ్య, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పర్వత్‌రెడ్డి, టీడీపీ కల్వకుర్తి మండల ప్రధాన కార్యద ర్శి పీ.తిమ్మయ్య, గుండూర్ మాజీ సర్పంచ్ పర్వత్‌రెడ్డి, నాయకులు ఖాజా, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నర్సింహులు

డిండికి నీటి తరలింపు ఆపాలి

● సీపీఎం నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి పర్వతాలు

అచ్చంపేట: నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీటి తరలింపును ఆపి నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్థం పర్వతాలు డిమాండ్ చేశారు. శనివారం అచ్చంపేట సీఐటీయూ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోతున్న ఉమ్మడి పాలమూర్ ప్రజలకు సాగు, తాగునీరు ఇవ్వకుండా ఇతర జిల్లాలకు తరలించుకు పోవడం సరైంది కాదని, భూములు కోల్పోయి నిర్వాసితులౌతున్నది ఇక్కడి రైతులు, ప్రజలు అయితే ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన తరువాతే ఇక్కడి నుంచి నీటిని తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. పాలమూరు పథకంలో నార్లాపూర్ నుంచి డిండి పేరిట నీరు తరలింపు ఆపాలని, కృష్ణా నీటిని నల్గొండ జిల్లాకు నీరు కావాలనుకుంటే శ్రీశైలం దిగువన ఉన్న నాగార్జున్‌సాగర్‌నుంచి నీరు తరలించుకోవచ్చని ఆయన కోరారు. నిర్మాణం చివరలో ఉన్న భీమా, కల్వకుర్తిచ కోయిల్‌సాగర్, నెట్టెంపాడు ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలన్నారు. చంద్రసాగర్ నుంచి అమ్రాబాద్ మండలానికి ఎత్తిపోతల ద్వారా తుమ్మన్‌పేట నుంచి బల్మూర్‌కు ఎత్తిపోతల ద్వారా ఆయా గ్రామాలకు నీరందించాలన్నారు. ఈ నెల 28న అన్ని నియోజకవర్గాలలో ఈ విషయంపై సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశ్యానాయక్, మహేందర్, శంకర్, నాగరాజు, అహ్మద్ తదితరులు ఉన్నారు. ఈ ధర్నా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

ఆస్పత్రిని సందర్శించిన డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో

తిమ్మాజిపేట: తిమ్మాజిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రిని జిల్లా ఉపవైద్యాధికారి వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఇస్మాయిల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రుబెల్లా వ్యాక్సినేషన్ ఏవిధంగా జరుగుతుంది, ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు, ఇ-ఔషధి, ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు వస్తున్న రోగుల సంఖ్య, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణపై వైద్యసిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆయన వెంట సూపర్‌వైజర్ గౌస్, ఫార్మసిస్ట్ బాలరాజు, ఆరోగ్యమిత్ర విష్ణు, తదితరులున్నారు.

లట్టుపల్లి వైద్యాధికారికి షోకాజ్ నోటీసు

నాగర్‌కర్నూల్ వైద్యవిభాగం: విధులకు గైర్హాజరైన లట్టుపల్లి వైధ్యాదికారికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.సుధాకర్ లాల్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. శనివారం బిజినేపల్లి మండలంలోని లట్టుపల్లి గ్రామ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ ఓ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి డాక్టర్ మహేశ్వరి కొంతకాలంగా అధికారుల అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అవుతుందనే కారణంతో షోకాజు నోటీసు జారీచేశారు.



వెంకటేశ్వర : లై

పెబ్బేరులో కూరగాయల ధరలు

కిలోకు.. రూ.లలో..



టమాట	50	ఉల్లిగడ్డ	15
కాకరకాయ	20	బెండకాయ	20
ఆలుగడ్డ	20	క్యాబేజీ	20
క్యారెట్	30	దొండకాయ	20
బీట్‌రూట్	30	బీరకాయ	20
చెవులకాయ	20	బీన్స్	30
వంకాయ	20	చిక్కుడుకాయ-	40
పచ్చిమిర్చి	40		

పెబ్బేర్ మండల సమాచారం

తహసీల్దార్	- 9000101524
ఎంపీడీవో	- 8008901097
ఎంఈవో	- 9494307326
వ్యవసాయాధికారి	- 7288894329
పీఆర్‌ఏఈ	- 9440395245
ఏపీఎం	- 8790990705
ఎస్సై	- 9440795729
విద్యుత్ ఏఈ	- 9440813500
పశువైద్యాధికారి	- 7702771478
ఈజీఎస్ పీవో	- 7095504747
ఇఓఆర్‌డి	- 8464956562

సబ్‌స్టేషన్ల నెంబర్లు....

ట్రాన్స్‌కో ఏఈ	- 9440813500
పెబ్బేరుసబ్‌స్టేషన్	- 7382605884
శ్రీరంగాపురం	- 7382605886
అయ్యవారిపల్లి	- 9542762369
సూగూరు	- 9542820396

మట్టి వినాయకున్నే కొలుద్దాం...

● ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



పెబ్బేరులో మట్టి వినాయకునికి పూజ చేస్తున్ననిరంజన్‌రెడ్డి

పెబ్బేరు: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులనే ఏర్పాటు చేద్దామని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ గౌనిబుచ్చారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి పూజలు నిర్వహించా టరు. వ్యవసాయ మార్కెట్‌లో మట్టి వినాయకున్ని ఏర్పాటు చేసి అందరికి ఆదర్శ ంగా నిలిచారని అందుకు చైర్మన్‌ను అభినందించారు. మట్టివినాయకున్ని తయారు చేసిన గోపి, గౌతమ్‌లను సన్మానించారు. బుచ్చారెడ్డి, విండో చైర్మన్ కోదండరాంరెడ్డి, వైస్‌చైర్మన్ విశ్వరూపం, శంకర్‌నాయుడు,ముస్తాక్, అక్కమ్మ, గౌడ నాయక్, శాంతన్న, వే ణు, రాజు, హరినాథ్, ఎల్లారెడ్డి, శ్రీనివాసులుశెట్టి ఉన్నారు.

శ్రీరంగాపురంలో....

మండల కేంద్రంలో ఎమ్మెల్యే చిన్నారెడ్డి నిధులతో నిర్మించిన గణేష్ మండపానికి వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి ప్రారంభించారు. గ్రామ మత్స్యకారుల సంఘం వినతి మేరకు ఎమ్మెల్యే నిధుల నుంచి 50 వేల రూపాయలు చిన్నారెడ్డి మంజూరు చేశారు. అనంతరం వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. గణేష్ మండపాన్ని మంజూరు చేసిన చిన్నారెడ్డికి మత్స్యకారుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో వార్డు సభ్యులు అంజి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌గౌడ్, మత్స్యకారులు కృష్ణయ్య, వెంకటయ్య, మూర్తి తదితరులుపాల్గొన్నారు.

పాన్‌గల్‌లో...

మండల కేంద్రంతో పాటు కేతేపల్లి, రేమద్దుల, శాఖాపూర్, బుసిరెడ్డిపల్లి, మహ్మదాపూర్, రాయినిపల్లి తదితర గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కేతేపల్లిశివాలయంలో ఏర్పాటు చేసిన గణనాథునికి సీనియర్ నాయకులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యువకులు, మండపాల నిర్వహకులు ఉన్నారు.

వీపనగండ్లలో...

మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలో మండల ప్రజలు వినాయక చవితిసందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వీధుల్లో మండపాలను ఏర్పాటుచేసిప్రత్యేక అలంకరణ, మంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహిస్తూ వినాయకున్నిఏర్పాటు చేశారు. వీపనగండ్లలోని ఎల్లమ్మగుడి పక్కన ఏర్పాటు చేసిన వినాయకుడు తన వాహనమైన ఎలుకకువైద్య పరీక్షలు నిర్వహిస్తూ డాక్టర్ అవతారంలో కనిపించి అందరిని ఆకట్టుకున్నాడు. నాయకులు, గ్రామస్తులు వినాయకుడికి ప్రత్యేక పూజలునిర్వహించారు.



పాన్‌గల్‌మండలం కేతేపల్లి గ్రామంలోని వినాయకునికి ప్రత్యేక పూజలు చేస్తున్న మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి

చిన్నంబావిలో...

మండల పరిధిలోని పెద్దదగడ, కొప్పునూర్, దగడపల్లి,పెద్దమారూర్, బెక్కెం, వెలగొండ, అయ్యవారిపల్లి తదితర గ్రామాలలో వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు.వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు,గ్రామ సర్పంచులు, యూత్‌సభ్యులువెంకటేష్, రాఘవేందర్, బాలకృష్ణ, రాజు, కురుమూర్తి, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల వద్ద ప్రత్యేక నిఘా

పాన్‌గల్: మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై సునీల్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 11 రోజుల్లో వేసే నిర్వహకులు 10వ రోజైన సెప్టెంబర్ 3వ తేదీన నిమజ్జనానికి తరలించాలని ఆయ నసూచించారు.సమావేశంలో ఏఎస్సై రామస్వామి, హెడ్‌కానిస్టేబుల్ నిరంజన్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

పెబ్బేరు: ఆరోగ్య సమస్యల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి పంపిణీ చేశారు. పెబ్బేరుకు చెందిన రాములు కుమార్తె ప్రియాంకకు రూ. 42వేల 500ల చెక్కు, నాగసానిపల్లి గ్రామానికి చెందిన దయాకర్ కుమారుడు వినయ్‌కుమార్‌కు రూ. 11వేల 500ల చెక్కును పంపిణీ చేశారు. బుచ్చారెడ్డి, కోదండరాంరెడ్డి,విశ్వరూపం, హరిశంకర్‌నాయుడు,ముస్తాక్ ఉన్నారు.

వ్యాధుల నిర్మూళనకే రూబెల్లా

పాన్‌గల్: చిన్నారుల ప్రాణాంతక వ్యాధులైన తట్టు, మీజిల్స్ రూబెల్లా వ్యాధుల నిర్మూళనకు ప్రతి విద్యార్థి వేయించుకోవాలని డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తపేట, దొండాయపల్లి,రాయినిపల్లి,బుసిరెడ్డి ప్రాథమిక పాఠశాలలతో పాటు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. సీహెచ్‌వో భాస్కర్, హెల్త్‌సూపర్ వైజర్ కేశవులు, హెల్త్‌అసిస్టెంట్ రాంచంద్రయ్య, ఏఎన్‌ఎంలు విద్యావతి, గీతాదేవి, కళావతి, సుధారాణి, ఆశా కార్యకర్తలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

పాన్‌గల్: గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకొని బహిరంగ మలవిసర్జనరహిత గ్రామంగా గుర్తించేందుకు కృషి చేయాలని సర్పంచ్ మంజుల అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంగళాయపల్లి గ్రామంలో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణాలను పంచాయతీ కార్యదర్శి శివశంకర్,ఫీల్డ్ అసిస్టెంట్ నాగిరెడ్డిలతో కలిసి పరిశీలించారు. మాజీ సర్పంచ్ వెంకటేష్, సాక్షర భారత్ కోఆర్డినేటర్ రషీద్, నాయకులు ఆంజనేయులు, రాజు, గ్రామస్తులు ఉన్నారు.

సంతలో ముమ్మర తనిఖీలు

పెబ్బేరు: మండల కేంద్రంలో శనివారం జరిగిన సంతలో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. వచ్చే నెల 2న బక్రీద్ పండుగ ఉన్నందున గోవులను విక్రయించకుండా నిరోధించారు. శుక్రవారం రాత్రి నుంచే కొత్తకోట సీఐ సోమ్‌నారాయణ్‌సింగ్, ఎస్సైఓడీ రమేష్ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు.

అఖిల పక్షం ధర్నాను విజయవంతం చేయండి

పెబ్బేరు/శ్రీరంగాపురం: నీళ్ల కోసం నిర్వాసితల కోసం నిర్వహించే అఖిల పక్షం ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకరప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్, శ్రీరంగాపురంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 28న వనపర్తి నియోజకవర్గం పరిధిలో ధర్నా చౌక్ వద్ద అఖిల పక్షం, కుల సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతలను రెండు భాగాలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు హరిశంకర్‌రెడ్డి, రాగివేణు, రాజేంద్రప్రసాద్, గందంరాజశేఖర్, శ్రీనివాస్‌గౌడ్, పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు అక్కిశ్రీనివాస్‌గౌడ్, ఆంజనేయులు, విజయవర్ధన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు ఆనంద్‌రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహేష్‌గౌడ్, శ్రీరంగాపురం సర్పంచు వెంకటస్వామి, బక్కయ్య, నాయకులు అంజినాయుడు,,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సమితి ఆధ్వర్యంలో...

ఈ నెల 28న వనపర్తిలో జరిగే అఖిల పక్షం ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జక్కుల వెంకటయ్య, పరమేష్, నరసింహ్మా, శ్రీనివాసులు తదితరులు కోరారు.

పాన్‌గల్‌లో....

నీళ్ల కోసం నిర్వాసితల కోసం నిర్వహించే అఖిల పక్షం ఆధ్వర్యంలో 28న జిల్లా కేంద్రంలో నిర్వహించే మహా. ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకరప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శులు రాగివేణు, రఘుపతినాయుడు, జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, నాయకులు రాముయాదవ్, జ్యోతినందన్, ఆదిగోపాల్, నరసింహ్మా తదితరులు ఉన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు శంకర ప్రసాద్

వీపనగండ్లలో...

నీళ్ల కోసం, నిర్వాసితుల కోసం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలంత కలిసి ఒకే గొంతు వినిపిస్తూ న్యాయ పోరాటాలకు ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలతో కలిసి సిద్ధమవుతున్నట్లు సీపీఎం మండల పార్టీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్, యుగందర్, శేఖర్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్‌లు వేరువేరుగా విలేఖరుల సమావేశంలో తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాకు జరుగుతున్న నీటి అన్యాయాన్ని అడ్డుకుంటున్న చేపడుతున్న ధర్నాకు పార్టీలకు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

చిన్నంబావిలో...

నీళ్ల కోసం నిర్వాసితల కోసం నిర్వహించే అఖిల పక్షం ఆధ్వర్యంలో ఈ నెల 28న జిల్లా కేంద్రంలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకరప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని వారు కోరారు.

భక్తిశ్రద్ధలతో సూగూరయ్య ఉర్సు

పెబ్బేరురూరల్: మండల పరిధిలోని సూగూరు గ్రామంలో హజ్రాత్ సయ్యద్ ఫకీరుల్లాషాఖాద్రి ఉర్సు ఉత్సవాలు మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఫితాధిపతిసయ్యద్ మక్బుల్ ఆధ్వర్యంలో 675 ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇతర రాష్ట్రాలనుంచే గాక అమ్మడి పాలమూరు జిల్లా నుంచి కులమతాలకు అతీ తంగా తరలివచ్చారు. శనివారం దర్గా దర్శనానికి భక్తులు వేలాదిసంఖ్యలో తరలివచ్చారు. పెబ్బేరు ఎస్సై ఓడీరమేష్, పోలీసు బందోబస్తుఏర్పాటు చేశారు.

ప్రభుత్వాలు వాగ్దానాలు అమలు చేయాలి

చిన్నంబావి: ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీలను ప్రభుత్వం దోపిడికి గురిచేస్తుందని ఆర్థికంగా,రాజకీయంగా అసమానతలకు గురి చేస్తుందని అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా హామీలు అమలు చేయడం లేదని టీమాస్ ఫోరం నాయకులు కుమార్, ఆది మండల తహసీల్దార్ నదీంఅహ్మద్‌కు సమస్యలతో కూడిన మెమోరాండం సమర్పించారు.

ఇంటర్వ్యూ

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

● సహదేవుడు, గ్రామ కార్యదర్శి కంచిరావుపల్లి



పెబ్బేరురూరల్: మండల పరిధిలోని కంచిరావుపల్లిలో పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు కంచిరావుపల్లి గ్రామకార్యదర్శి సహదేవుడు ఆంధ్రటజ్యోతికి ఇచ్చిన ఇంట ర్వ్యూలో తెలిపారు.

గ్రామంలో పారిశుధ్యంపై ఏయే పనులు చేస్తున్నారు....?

గ్రామంలో వర్షాకాలంలో వీధిరోడ్లు బురద కావడం, గుంతలలో నీరు ఆగడంతో మొరంతో రోడ్లను అభివృద్ధి చేశాం.

గ్రామంలో తాగునీరు వీధిలైట్ల పరిస్థితి ఎలా ఉంది

గ్రామంలో తాగునీరు పుష్కలంగా సరఫరా చేస్తున్నాం. భీరమ్మ పండుగ సందర్భంగా ప్రతి స్తంభానికి వీధిలైట్లు వేశాం.

హరితహరం కార్యక్రమం ఎలా ఉంది

గ్రామానికి ప్రభుత్వం 40వేల టార్గెట్ ఇచ్చింది. ఇప్పటికే 27 మొక్కలు నాటాం. మిగతా మొక్కలు నెలరోజుల్లో నాటెస్తాం.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

కొత్తకోట: మదర్ థెరిస్సా యువజన సంఘం ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 107వ, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ పీజే. బాబు మాట్లాడుతూ ప్రార్థించే పెదాలకన్న సేవలు చేసే చేతులే మిన్న అని నమ్మిన మదర్ థెరిస్సా ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై రవికాంత్‌రావు, సంఘం నాయకులు యాదిరెడ్డి, తిమ్మన్న యాదవ్, నాగన్న యాదవ్, రామకృష్ణ, శంకర్ ఉన్నారు.

అమరచింత: మధర్‌థెరిస్సా జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న మధర్‌థెరిస్సా విగ్రహానికి గ్రామసర్పంచు, మధర్‌థెరిస్సా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శ్యాంసుందర్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో అజయ్, వెంకటేష్, వివిధపార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చిట్టెం నర్సిరెడ్డి జయంతి

ఆత్మకూర్: చిట్టెం నర్సిరెడ్డి జయంతి సందర్భంగా శనివారం టీఆర్ఎస్, టీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఆత్మకూర్‌ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మక్తల్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు బీమా ప్రాజెక్టు తదితర ప్రజల మౌళిక వసతుల కోసం చిట్టెం నర్సిరెడ్డి విశేష కృషి చేశారని కొనియాడారు. అదే బాటలో స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి ప్రజల మధ్య ఉంటూ వారిసంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు రియాజ్, రవీందర్, షాలంపాషా, జమావ్, ప్రశాంత్, జహంగీర్, ప్రవీణ్, రషీద్, ఆనంద్, నరేందర్ ఉన్నారు.

'రుబెల్లా టీకాలు విధిగా వేయించాలి'

ఆత్మకూర్: రుబెల్లా టీకాలు చిన్నారులకు విధిగా వేయించాలని జడ్పీటీసీ బాలకిష్టన్న తెలిపారు. శనివారం మండల పరిధిలో రేచింతల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు వైద్య అధికారులు చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఈ టీకాలను వేసుకొని అంటువ్యాధులు తదితర వాటిని చిన్నారులను కాపాడాలన్నారు. కార్యక్రమంలోసర్పంచుతో పాటు అధికారులు పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానం రద్దు కోసం ఉద్యమిద్దాం'

అమరచింత: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రాల్లో నిర్వహించే ధర్నా గోడపత్రికను జడ్పీ హెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విడుదలజేశారు. సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్‌ను పునరుద్దరించే వరకు ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బషీర్‌అహ్మద్, టీపీటీఎఫ్, కరుణాకర్, పాండు, అక్తర్, విమల, ఉపాధ్యాయులు ఉన్నారు.

కనిమెట్టలో ఎద్దులు చోరీ

కొత్తకోట: మండలంలోని కనిమెట్ట గ్రామంలో కాడెద్దులు చోరీకి గురైనా సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన బాలయ్య తన రెండు కాడెద్దులను బావి దగ్గరనే ఉంచి గుడిసెలో నిద్రపోయాడు. మధ్య రాత్రి లేచి చూస్తే ఉన్న ఎద్దులు తెల్లవారుజామున కనబడలేదన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎద్దులను తీసుకువెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు ఎద్దుల విలువ లక్ష రూపాయాలు ఉంటుందన్నారు. గ్రామ పోలీసు ద్వారా సమాచారం అందింది కానీ బాధితుడు ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని ఎస్ఐ రవికాంత్‌రావు తెలిపారు.

'రజకులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి'

మదనాపురం: రజకులు సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని రాష్ట్ర రజక సంఘం కార్యదర్శి బండలయ్య అన్నారు. శుక్రవారం మండల రజకుల సమావేశం మార్కెట్ యార్డులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రజకులకు 250 కోట్లు కేటాయించడం సంతోషకరమైన విషయం. రజకులకు వ్యక్తిగత రుణాలు, గ్రూపు రుణాలు, బ్యాంకులతో ఎలాంటి సంబంధాలు లేకుండా రుణాలను అందజేయాలని అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ సమక్షంలో రజక సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బాలస్వామి, ఉపాధ్యక్షుడిగా ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా యాదగిరిబాబు, కార్యవర్గ సభ్యులు సత్యం, లింగన్నలను ఎన్నుకున్నారు.

ప్రయాణికులకు తప్పని తిప్పలు

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణం
- నీరు విడుదల చేస్తే కల్వర్టు నిర్మాణం అసాధ్యం
- పట్టించుకోకుండా రోడ్డు తవ్విన వైనం

అమరచింత: మండల పరిధిలోని పాంరెడ్డిపల్లె గ్రామం నుంచి మరికల్ నారాయణపేటకు వెళ్లే ప్రధాన రోడ్డును బ్రిడ్జిలు, కల్వర్టులు నిర్మాణానికి గత ఏడాది తవ్వారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భీమా ఫేస్ -1 కాలువ పనులు పరిశీలనలో భాగంగా ఇటీవలే ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి ఆ కాలువపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. ప్రయాణికులకు కూడా ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. కానీ ఇప్పటికీ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కాలేదని ప్రయాణికులు వాపోతున్నారు.

ఖరీఫ్‌లో సాధ్యం కాదని తెలిసినా రోడ్డు తవ్వారు

మండల కేంద్రం నుంచి మస్తీపూర్ నందిమల్ల జూరాల ప్రాజెక్టుకు వెళ్ళే ప్రధాన రహదారికి ఇరువైపుల పంటపొలాలు ఉండడంతో ఖరీఫ్ సీజన్‌లో పంటసాగుకు అమరచింత లిఫ్టుద్వారా నీటి విడుదల చేస్తే కల్వర్టు నిర్మాణానికి సాధ్యం కాదని తెలిసినా భీమా కాలువ, కల్వర్టుకు రోడ్డును అడ్డంగా తవ్వారు. ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా పంటలు సాగుచేయక ముందు రైతుల పంట పొలాల్లో వెళ్ళే వారు పంటలు సాగు చేశారు. దీంతో అటువైపుగా వెళ్ళే ప్రయాణికులు ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద ఉన్న క్రాస్‌రోడ్డు వరకు నాలుగు కిలోమీటర్లు అదనంగా వెళ్లి అక్కడినుంచి వెళ్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ గుర్తించి ప్రయాణికులకు ప్రత్యామ్నాయంగా రోడ్డు ఏర్పాటు చేసి రైతు పొలాలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రయాణికులు కోరుతున్నారు.



రోడ్డుకు అడ్డంగా తవ్విన కల్వర్టు గుంత

రైతులకు, ప్రయాణికులకు రోడ్డు వేయాలి



మండల కేంద్రం నుంచి మస్తీపూర్, నందిమల్ల జూరాల ప్రాజెక్టు వెళ్ళే ప్రయాణికులు రోడ్డు సదుపాయం లేదు. రైతులు పొలాలకు వెళ్లేందుకు రోడ్డు వేయాలి.

- లక్ష్మికాంత్‌రెడ్డి, అమరచింత

బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలి



మండల కేంద్రంనుంచి మరికల్, నారాయణపేట, మక్త ల్ వెళ్ళడానికి ఇదే ప్రధాన రోడ్డు. పెద్ద చెరువుకు భీమా నుంచి నీళ్లు రావడానికి కాలువలో అడ్డంగా మట్టి వేయడంతో చెరువు రైతులకు సాగుకు ఇబ్బంది ఏర్పడుతుంది. కావున వెంటనే బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలి.

- కృష్ణమూర్తి, పాంరెడ్డిపల్లె

సినిమా గైడ్



పరమేశ్వరి: ఫిదా
భవాని : జయదేవ్
శ్రీదేవి : మాయమాల్

ఆత్మకూర్

హైటెక్: ఫిదా

మదనాపురం కూరగాయల ధరలు

కిలోకు.. రూ.లలో..



టమాట	60	వంకాయ	40
కాకరకాయ	60	పచ్చిమిర్చి	80
ఆలుగడ్డ	30	ఉల్లిగడ్డ	16
క్యారెట్	80	బెండకాయ	40
బీన్స్	80	క్యాబేజి	40
బీట్‌రూట్	60	దొండకాయ	40
చెవులకాయ	50	బీరకాయ	60

మదనాపురం మండలాధికారులు

తహసీల్దార్	- 9100904738
గిర్దావర్	- 9848464658
ప్రభుత్వ వైద్యశాధికారి	- 9703810854
పశువైద్యాధికారి	- 7702771305
ఎస్సై	- 9652075545
రైల్వే స్టేషన్	- 08545-224147
ఎంపీడీవో	- 8008901095
వ్యవసాయాధికారి	- 7288894323
సీఐ	- 9440795737
ఏఈ పంచాయతీరాజ్	- 9440786555
ఏఈ విద్యుత్	- 9440813499

వాడవాడల్లో కొలువైన బొజ్జగణపయ్య



కొత్తకోటలోని కనిమెట్టలో కొలువైన వినాయకుడు



ఆత్మకూర్ మండలంలోని బాలకిష్టమ్మనగర్‌లో...

కొత్తకోట: నియోజక వర్గం పరిధిలో వినాయక చవితి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కొత్త కోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెద్దమందడి మండలాలల్లోని వాడవాడల్లో బోజ్జగణపయ్యలు కొలువయ్యారు. మండల వ్యాప్తంగా 172 వినాయక విగ్రహాలను ప్రతిష్టించి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కొత్తకోటలో పాత కాలేజీ వద్ద ధూల్‌పేట యువజన సంఘం, రచ్చకట్ట రైతు సంఘం, విద్యానగర్ కాలనీలో ఆ కాలనీ యువకలు, గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో యాదవ యువకులు వినాయక విగ్రాహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. ఈ పూజల్లో ఎంపీపీ గుంత మౌనిక, జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ పీజే. బాబు, సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, సర్పంచు చెన్నకేశవరెడ్డి, ఎంపీటీసీలు బాబురెడ్డి, సంజీవులు, పద్మనాగన్న, మన్నెమ్మ సత్యంలతో పాటు టీపీడీ, టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

అమరచింతలో...మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అదే విధంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుడిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో లచ్చగౌడ్, అంజిగౌడ్, భూషణంగౌడ్, నాగరాజుగౌడ్, మధుగౌడ్ తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్‌లో... మండలంలోని ఆయా గ్రామాలలో వాడవాడల్లో గణనాథులు ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్టించారు. నిర్వాహకులు మండపాల దగ్గర అన్నదానం చేపట్టారు.

మదనాపురంలో... మండలంలోని ఆయా గ్రామాల్లో యువకులు వినాయక విగ్రహాలను ప్రతిష్టించుకున్నారు. పెద్దమందడిలో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, ప్రజలు భక్తి శ్రద్ధలతో విగ్రహలను ప్రతిష్ఠించారు.

'స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుతాం'

అమరచింత: అక్టోబర్ 2 నాటికి స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దుతామని ఈవోపీఆర్‌డీ రఘునాథ్‌రెడ్డి అన్నారు. శనివారం మస్తీపూర్, పాంరెడ్డిపల్లెలో మరుగుదొడ్ల నిర్మాణాలపై సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా కలెక్టర్ శ్వేతామహంతి జిల్లాలోని 14 మండలాలలో 34 గ్రామాలను ఎంపిక చేశారని పేర్కొ న్నారు. అందులో మస్తిపూర్, పాంరెడ్డిపల్లె గ్రామాలను ఉన్నాయని అ న్నారు. ఈసర్వేలో మస్తిపూర్‌లో 336, పాంరెడ్డిపల్లెలో 107 కుటుంబాలు మరుగుదొడ్లు నిర్మించుకున్నాయి. మిగిలిన 157 కుటుంబాలకు నిర్మించేలా సోమవారం నుంచి పూర్తిస్థాయి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసులు, ఏపీవో సుకన్య, రఘు, పంచాయతీ కార్యదర్శులు యశోద, కృష్ణ య్య, వీఆర్‌వో నాగిరెడ్డి, సర్పంచులు వెంకటన్న, సుజాతలు ఉన్నారు.

'సమాజానికి ఆరోగ్యకరమైన పౌరులను అందించాలి'



విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

కొత్తకోట: సమాజానికి ఆరోగ్యకరమైన పౌరులను అందించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రవింద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఢిల్లీ ఒలంపియాడ్ హైస్కూల్ విద్యార్థులకు రుబెల్లా టీకాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా డైరెక్టర్ విజయన్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండులు ఉన్నారు. అంతకు ముందు డాక్టర్లు సౌజన్య లత, తేజస్విణీ ఆరోగ్య వైద్య సిబ్బంది 650 మంది విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురి మృతి

- **వనపర్తి జిల్లాలో నలుగురు**
- **మహబూబ్‌నగర్ జిల్లాలో ఒకరు**
- **గద్వాల జిల్లాలో మరొకరు..**
- **కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు**

మరికల్: మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ మండలంలోని కన్మనూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ (34) శుక్రవారం విద్యుదా ఘాతంతో మృతిచెందాడు. ఉదయం 6గంటల ప్రాంతం లో కుళాయిని నీటిని పట్టుకునేందుకు మోటార్‌ను బిగించి స్టార్ట్ చేయగా వైరుకు అర్త్ రావడంతో షాక్‌నకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ఈయన తల్లి వెంకటమ్మ ఇప్పటికే పక్షవాతంతో మంచానపడగా తండ్రి వెంకటయ్య గౌడ్ గుండె సర్జరీ చేయించుకొని చికిత్స పొందుతున్నాడు. మృతుడి భార్య లావణ్య గ్రామంలోని 9వ వార్డు సభ్యురాలు. భర్త మృతిని తట్టుకోలేని భార్య లావణ్యకు గుండెపోటుకు గురైంది. బంధువులు ఆమెను మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఐదేళ్లలోపు కుమారుడు ఉన్నారు. కుటుంబమంతా ఇతనిపైనే ఆధారపడి ఉంది. వీరి ఆలనాపాలన ఎవరు చూస్తారనని స్థానికులు వాపోయారు.

గద్వాల జిల్లా మానవపాడు మండలంలో..

ఉండవల్లి : చెన్నిపాడు గ్రామానికి చెందిన జగ్గుల శ్రీనివాసులు(26) పోతులపాడు స్టేజీ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఇతను తన అక్కతో కలిసి మధ్యాహ్నం పురుగు మందు కొనుగోలు నిమిత్తం చౌరస్తావకు వచ్చాడు. తిరిగి గ్రామ చౌరస్తాకు వచ్చేందుకు గుర్తుతెలియని వ్యక్తిని ద్విచక్ర వాహనంపై ఎక్కాడు. మార్గమధ్యలో డీసీఎం వాహనాన్ని క్రాస్ చేయబోయి అదుపుతప్పి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో శ్రీనివాసులు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని పోలీసులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించిగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రమోహన్‌రావు తెలిపారు.

వినాయక చవితిరోజు అపశ్రుతి

వనపర్తి వ్యవసాయం: వినాయకుడి అలంకరణ కోసం జొన్న కంకులు, గరకను తీసుకొచ్చేందుకు శుక్రవారం జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు విద్యార్థులు పొలానికి వెళ్లి విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. పీర్లగుట్ట ప్రాంతానికి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న శ్రీకాంత్(18), పదవ తరగతి చదువుతున్న కిషోర్(16)లతో పాటు మరో యువకుడు వినాయకుని అలంకరణ కోసం జొన్న కంకులు తీసుకొచ్చేందుకు ఉదయం 10 గంటలకు సమీప గ్రామం శ్రీనివాసపురం శివారుకు ఆటోలో వెళ్లారు. ఆటోను డ్రైవర్‌తో పాటు రోడ్డుపక్కన నిలిపి వెళ్లారు. ముగ్గురు కలసి గరికను తీసుకువచ్చి ఆటోలో పెట్టా రు. జొన్న కంకులు తీసుకురావడం కోసం ఇద్దరు జొన్న పంట దగ్గరకు వెళ్లారు. మరో యువకుడు వెనకనే ఉండిపోయాడు. జొన్న పంటకు రైతు విద్యుత్ వైరు ఏర్పాటు చేసిన విషయం గమనించకుండా జొన్నకంకులు తెంపడానికి వెళ్లడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. ఎంతకీ రాకపోవడంతో వెనకనే ఉండిపోయిన యువకుడు జొన్నపంట దగ్గరకు వెళ్లి చూడగా ఇద్దరు పడిఉన్నారు. ఎంత పిలిచినా పలకక పోవడంతో అనుమానం వచ్చి తిరిగి వెళ్లి తమ మిత్రులకు, వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. వారు సంఘటనా స్థలానికి వచ్చి కరెంటు సరఫరాను నిలిపివేయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్యయాదవ్ సంఘటనా స్థలానికి చేరుకొని మృదేహలను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం కన్వీనర్ మెంటపల్లి పురుషోత్తంరెడ్డిలు సంఘటనా స్థలానికి వెళ్లి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల చొప్పున ఇచ్చారు. అనంతరం పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహలను ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు విద్యార్థుల తల్లులు లక్ష్మి, శాంతమ్మల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై మశ్చేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం బాధితుల ఇంటికి టీడీపీ పొలిట్‌బ్యూరో రావుల చంద్రశేఖరరెడ్డి వెళ్లారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు అందజేశారు.



సంఘటనా స్థలంలో నిరంజన్‌రెడ్డి

ట్రాక్టర్ బోల్తా..



మృతదేహన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని దేవరగట్టు సమీపంలో శుక్రవారం రాత్రి ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. గద్వాల జిల్లా గట్టు మండలం మెన్‌దొడ్డికి చెందిన రాజు (35) వనపర్తి జిల్లా మెటుటపల్లిలోని రామన్న వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతని వెంట చెన్నూర్ వెనికితండాకు చెందిన గిరిజన మహిళ సునీత(25), జయమ్మలు కూలీ పనికి వెళ్లారు. రేవల్లి గ్రామానికి ట్రాక్టర్‌లో ఇటుకలను దించేసి రాత్రి 8 గంటల ప్రాంతంలో తిరిగి వస్తున్నారు. గోపాల్‌పేట దేవరగట్టు సమీపంలో జోరుగా వర్షం వచ్చింది. ఈ సమయంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోర్లా పడింది. ప్రమాదంలో డ్రైవర్‌రాజు టైరు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్‌లో కూర్చున్న సునీత ట్యాలీ కింద పడి మృతి చెందింది. జయమ్మకు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై సైదులుగౌడ్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాలను వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలు సునీతకు భర్త శంకర్, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

ఊపందుకున్న జల ఉద్యమం

- **నీటి ఘోషపై సర్వత్రా చర్చ**
- **నదీజలాలు, ప్రాజెక్టులు, పరిహారంలో అన్యాయం జరుగుతుందనే భావన**
- **పాలమూరును జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలనే డిమాండ్‌పై వినిపించని గళం**
- **రేపు నియోజకవర్గ కేంద్రంలో ధర్నాలకు సమాయత్తం**

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి: కృష్ణానది పరివాహక ప్రాంతం అధికంగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లాకు గత ప్రభుత్వాల హయాంలో ఆ జలాలను అందించడంలో జరిగిన లోపాన్ని సరిచేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సరైన కార్యాచరణ అమలు చేయడం లేదనే చర్చ జిల్లాలో కొనసాగుతోంది. సమైక్య ఆంధ్రప్రదేశX ఏర్పాటుతో అప్పర్ కృష్ణా, భీమా ప్రాజెక్టులను జిల్లా కోల్పోయిందని, జూరాల మినహా సరైన ప్రాజెక్టు లేకపోవడంతో సారవంతమైన భూములు ఉన్నా, జిల్లా పొడవునా కృష్ణానది పారుతున్నా పంటలు పండక ఉపాధి కోసం వలసలు వెళ్లామని జనం అంటున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇదే అంశమై జిల్లాలో పోరాటం కొనసాగించిన ఇప్పటి ప్రభుత్వ, అప్పటి ఉద్యమ నేతలు తాజాగా వెళ్తున్న వైఖరిపై విమర్శ లొస్తున్నాయి. స్వరాష్ట్రం సిద్ధించిన ఈ చారిత్రక సందర్భంలో ఈ పొరపాటును సరిచేయాల్సిన ప్రభుత్వం భిన్నవైఖరితో వెళ్తుందనే అభిప్రాయం స్థానికంగా నెలకొంది. ఈ నేపథ్యంలో కృష్ణా జలాల్లో పాలమూరుకు సింహభాగం కేటాయించాలనే డిమాండ్‌తో పాటు, పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని రెండుగా చేపట్టాలనే డిమాండు ఊపందుకుంది. తాజాగా పాలమూరు ఎత్తిపోతల పథకం నుంచి డిండికి నీటిని తరలించడంపైనా ఈ ప్రాంతంలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. గోదావరి ప్రాజెక్టుల విషయంలో మహారాష్ట్రతో ఒప్పందాలు చేసుకునేందుకు చొరవగా వ్యవహరించిన ప్రభుత్వం, అదే చొరవను కృష్ణాబేసిX ప్రాజెక్టులకు సంబంధించి కర్ణాటకతో ఒప్పందాలు చేసుకునేందుకు చూపెట్టలేకపోయిందనే అభిప్రాయం ఇక్కడ నెలకొంది. ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఇచ్చే పరిహారం విషయంలో కూడా పాలమూరు ప్రాంతానికి అన్యాయమే జరుగుతుందనే భావన నెలకొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భూములు కోల్పోతున్న వారికి ఎకరాకు రూ.12లక్షల వరకు ఇస్తున్న ప్రభుత్వం, పాలమూరుకు వచ్చేసరికి దాన్ని గరిష్టంగా రూ.6.50కు తగ్గించిందని, పాలమూరు పట్ల ఈవివక్ష ఎందుకని ప్రతిపక్షాలు ముక్తకంఠంతో నిలదీస్తున్నాయి.

జాతీయ ప్రాజెక్టు కోసం గళమెత్తండి

పాలమూరు-రంగారెడ్డి జిల్లాల్లో 10లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ పథకంగా చేపట్టాలనే డిమాండ్‌ని తెరమీదకు తేవడంలో జిల్లా నాయకత్వం సరైన గళాన్ని వినిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంతో పాటు, గత ఎన్నికల ప్రచార సమయంలో బీజేపీ జాతీయ నాయకురాలు సుష్మాస్వరాజ్ స్వయంగా ఈపథకాన్ని జాతీయ పథకంగా చేపడతామని హామీ ఇచ్చిన విషయాన్ని జల ఉద్యమం చేస్తున్న నాయకులు గుర్తు చేస్తున్నారు. కృష్ణా జలాల సాధనే ధ్యేయంగా జిల్లాలో ఉద్యమం సాగుతున్న నేపథ్యంలో తాజాగా పాలమూరు ఎత్తిపోతలను జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలనే చర్చ క్రమేపీ బలపడుతోంది. ప్రజల్లో నెలకొన్న ఆకాం క్షను బలంగా ముందుకు తీసుకెళ్లాల్సిన నాయకత్వం ఆదిశగా వ్యవ హరించడం లేదనే అభిప్రాయం వెల్లడవుతోంది. జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు గానీ, ఢిల్లీస్థాయిలో కీలక బాధ్యతల్లో ఉన్న ప్రతిపక్ష జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి గళం విప్పాలనే డిమాండ్ వస్తోంది.

28న ధర్నాలకు సమాయత్తం

జల ఉద్యమంలో భాగంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈనెల 28న పూర్వపు జిల్లా పరిధిలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాల్లో ధర్నాలను విజయవంతం చేసేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. కాంగ్రెస్, టీడీపీ, తెలంగాణ ఇంటి పార్టీ, సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీతో పాటు పాలమూరు అధ్యయన వేదిక, తెలంగాణ జాయింట్ యాక్షX కమిటీ తదితర ప్రజాసంఘాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఎమ్మెల్యేలు డీకే అరుణ, జి.చిన్నారెడ్డి, చల్లా వంశీచంద్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట దయాకర్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మల్లురవి, చిత్తరంజX దాస్, ఎద్మ కిష్టారెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, సి.ప్రతాప్‌రెడ్డి, జిల్లా పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు బక్కని నరసింహులు, ఒబేదుల్లా కొత్వాల్, రాములు, కె.రామకృష్ణ, కృష్ణ, ఎX పీ వెంకటేశX తదితరులు ధర్నాల్లో పాల్గొనున్నారు. ఈ ధర్నాల వేదికగా పాలమూరు జలఘోషను తెలంగాణ సమాజానికి చాటిచెప్పాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నారు.

నేడు మత్స్య సహకారం సంఘం సమావేశం

కొల్లాపూర్ రూరల్: సింగోటం గ్రామంలో ఆదివారం నియోజకవర్గ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శుల సమావేశం నిర్వహిస్తున్నట్లు కొల్లాపూర్, సింగోటం పారిశ్రామిక సంఘం అధ్యక్షులు పిట్టల ఈదన్న, వాకిటి అంజనేయులు, పేబ్బేటి కృష్ణయ్యలు తెలిపారు. శనివారం ఆర్అండ్‌బీ అతిథి గృహ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమస్యలపై చర్చిస్తామన్నారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్ : 9000101488
వ్యవసాయాధికారి: 7288894354
ఎంపీడీఓ: 8008377455
ట్రాన్ X స్కో ఏఈ: 9440813494
పంచాయతీ కమిషనర్ 9951524815
సీఐ: 9440795725
ఎస్ఐ: 9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

15ఏళ్ల పిల్లలందరికీ రుబెల్లా టీకా వేయాలి



కల్వకోల్ విద్యార్థులకు టీకాలు వుస్తున్న వైద్య సిబ్బంది

పెద్దకొత్తపల్లి: 9 నెలల నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలందరికీ రుబెల్లా టీకాలు వేయాలని మండల వైద్యురాలు మౌనిక తెలిపారు. శనివారం కల్వకోల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రూబెల్లా టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూబెల్లా వ్యాధి ప్రాణాంతకమైనది అని దాని నివారించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గువ్వల రాములు, సర్పంచX పేబ్బేటి విజేయుడు, ఉప సర్పంచX వెంకటస్వామి, పాఠశాల చైర్మX శంకర్, హెచX ఎం నిర్మల, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రుబెల్లా టీకాలతో వ్యాధులు నివారణ

పెంట్లవెల్లి: రుబెల్లా టీకాలతో తట్టు, మాసూచి వ్యాధులను నివారించవచ్చని వ్యాక్సిX ను పిల్లలకు వేయించాలని ఇప్పించాలని ఉపాధ్యాయులు సీతారాములు అన్నారు. శనివారం మండల పరిధిలోని గోపాళ్లపూరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రూబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో నూర్జాహాX , సుమిత్ర, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



పెద్దకొత్తపల్లిలో క్రీడా పోటీలను ప్రారంభం చేస్తున్న ఎంపీపీ

పెద్దకొత్తపల్లి: ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ వెంకటేశ్వరావు, జడ్పీటీసీ సభ్యుడు సింగారం వెంకటయ్యలు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్కూల్ గేమ్ ఫెడరేషX క్రీడ పోటీలకు వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలను తగిన ప్రోత్సాహం ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసులు, హెచX ఎం బ్రహ్మాచారి, పీఈటీ లక్ష్మణ్, రాజు, నరేందర్, కురుమయ్య పాల్గొన్నారు.

సామూహిక సెలవు ఇవ్వండి

- ఎంఈఓకు విన్నవించిన ఉపాధ్యాయులు

పెద్దకొత్తపల్లి: సెప్టెంబర్ ఒకటో తేదీ ఉపాధ్యాయులకు సామూహిక సెలవు ప్రకటించాలని టీఎస్‌సీపీఎస్ఈఏ నాయకులు శనివారం మండల ఎంఈవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సామాజిక భద్రతకు విఘాతం కల్గించే సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానంతో చాలామంది రిటైర్ట్, మరణించారు ఉన్నా పింఛX అందక కుటుంబాలు వీధినపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛX ఉద్యోగి హక్కు అని సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు ప్రభాకర్, చంద్రశేఖర్, నారాయణ, గౌస్ భాష, మహేందర్, దేవయ్య, సుధీర్, మద్దిలేటి, సాయి ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కొలువుదీరిన గణనాథుడు

- ఘనంగా వినాయకుడి ఉత్సవాలు
- ప్రత్యేకంగా అలంకరించిన భక్తులు
- పెద్దకొత్తపల్లిలో వినాయకుని వద్ద అన్నదానం

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ప్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని దగ్గర శనివారం కనX రెడ్డి మాధవరెడ్డి కుటుంబ సభ్యులు అన్నాదానం చేశారు. మండలంలోని పెద్దకొత్తపల్లి, దేవలతిర్మాలపూర్, కల్వకొల్, వెన్నచెర్ల, చంద్రకల్ తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీను, సాయి, ఖాజ, అరవింద్ రెడ్డి, శంకర్, నవీX తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో వినాయకునికి పూజలు చేస్తున్న భక్తులు

వాడవాడల్లో..

కోడేరు: మండల కేంద్రంతో పాటు జనుంపల్లి, తీగలపల్లి, బావాయిపల్లి తదితర గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళల్లో భక్తులు గణేష్‌కు ప్రత్యేక చేశారు. విగ్రహాల వద్ద నిఘా విభాగం ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ షేక్ తెలిపారు. గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహానికి ప్రత్యేక పూజ చేశారు. కార్యక్రమంలో రమేష్, మహేష్, భాస్కర్, ఇమ్రాX , వెంకటేష్, సాల్మX , గని తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ చౌరస్తాలో భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

పెంట్లవెల్లిలో..

మండల కేంద్రంతో పాటు మంచాలకట్ట, మల్లేశ్వరం, జటప్రోల్, గోపాళపూరం, కోండూరు గ్రామాల్లో వినాయకుడిని ప్రత్యేకంగా అలంకరించారు.

కొల్లాపూర్ రూరల్‌లో..

మండలంలోని కుడికిళ్ల, నార్లాపూర్, సోమశిల, సింగోటం తదితర గ్రామాలల్లో వినాయక చవితి వేడుకలు భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.

వేడుకలను ఐకమత్యంగా జరుపుకోండి

- తెలంగాణ ఇంధన వనరుల ఉత్పాదక సంస్థ ఎండీ ఏలేని సుధాకర్ రావు

పెద్దకొత్తపల్లి: గ్రామాల్లోని ప్రజలు, యువకులు వినాయక చవితి వేడుకలను ఐకమత్యంగా జరుపుకోవాలని తెలంగాణ ఇంధన వనరుల ఉత్పాదక సంస్థ ఎండీ ఏలేని సుధాకర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకోల్ గ్రామంలో వీర శివాజీ యువసేన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వేడుకలో ఆయన పాల్గొని పూజలు చేశారు. మహిళలను ప్రతిఒక్కరూ గౌవరవించడం అలవర్చుకోవాలన్నారు. యువకులు, యువజన సంఘాల కార్యకర్తలు చురుగ్గా సేవా కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గువ్వల రాములు, సర్పంచX పేబ్బేటి విజేయుడు, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మినారాయణ, ఉప సర్పంచX వెంకటస్వామి, వీర శివాజి యువసేన సభ్యులు మదనX మోహాX గౌడ్, ప్రదీప్ కుమార్ శెట్టి పాల్గొన్నారు.



కల్వకోల్‌లో వినాయకునికి పూజలు చేస్తున్న సుధాకర్ రావు

కార్మిక చట్టాల సవరణ సరికాదు

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు అరుణ్ కుమార్

కొల్లాపూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని మాధవస్వామి ఆలయంలో నియోజకవర్గస్థాయి రైస్ మిల్ వర్కర్ల సమావేశం జరిగింది. ఆ సంఘం అధ్యక్షుడు బషీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అరుణ్ కుమార్ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 44 కార్మిక చట్టాలను సవరిస్తూ నాల్గు కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను హరించేందుకు కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. ధనవంతులకు అనుకులంగా చట్టాలను మార్చి కోట్లాది రూపాయలు దోచి పెడుతుందని ఆరోపించారు. కార్మికులకు చట్టబద్ధంగా వేతాలు ఇవ్వాలని పీఎఫ్, బోనస్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, మైనోద్దీX ఉన్నారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అభిలాష్ రావు

కొల్లాపూర్: బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామానికి చెందిన సూర్యనేని అభిలాష్ రావును ఎన్నుకున్నట్లు బీజేపీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ వేముల నరేందర్‌రావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరతX గౌడ్‌లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అభిలాష్‌రావు నియామకంపై స్థానిక నాయకులు ప్రదీప్, రామేష్ రాథోడ్, మహేష్, బీజేపీ నాయకులు శేఖర్ గౌడ్, సందు రమేష్, జాం పెద్దయ్య, శివుడు హర్షం వ్యక్తం చేశారు.

నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

పెంట్లవెల్లి: శ్రీశైలం ప్రాజెక్టులో ముంపునకు గురైన నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని 98 జీవో నిర్వాసితుల సంఘం నాయకుడు గాజుల ఖాజా మైనోద్దీX అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వివిధ పార్టీల నాయకులతో కలసి ముంపు బాధితుల అన్యాయంపై కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ 98 జీవో నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తాం అని అప్పటి ప్రభుత్వం చెప్పిందన్నారు. ప్రాజెక్టులో ముంపునకు గురై సారవంతమైన భూములు, ఇళ్లను కోల్పోయి తిండి లేక రోడ్డున పడ్డారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు డీష్ శేఖర్, యూతX కాంగ్రేస్ మండల అధ్యక్షుడు రఫీయోద్దిX , నిర్వాసితులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై చేయిచేసుకున్న వ్యక్తిపై కేసు

కోడేరు: కొల్లాపూర్ ఆర్టీసీ డ్రైవర్‌పై చేయి చేసుకున్న కోడేరుకు చెందిన ప్రైవేట్ వాహన డ్రైవర్ వడ్డె వెంకటేశX పై చేయి చేసుకోవడంపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ జనార్దనX రెడ్డి తెలిపారు. గతంలో బాధితుడు కోడేరు పోలీస్ స్టేషX లో ఫిర్యాదు చేసినట్లు ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

స్టాఫ్ రిపోర్టర్	998541 1502
పీసీ ఇన్‌చార్జి	998541 0921
వైద్యవిభాగం	95739 56521
వ్యవసాయం	98663 96565
వనపర్తిక్రైం	89855 34383
పురపాలకం	94410 24635
గోపాల్‌పేట	9440766142
ఖిల్లాఘనపురం	9704455456

వాడవాడలా కొలువు దీరిన గణపయ్య

● పూజల్లో పాల్గొన్న నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే

వనపర్తి పురపాలకం: వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. మండపాల్లో గణపతి విగ్రహ ప్రతిష్ఠలు అంగరంగవైభవంగా జరిగాయి. పూజా కార్యక్రమాల్లో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డినిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నారెడ్డిలు ప్రత్యేక ఆహ్వానితులుగా వెళ్లి పూజలు చేశారు. ఎమ్మెల్యే చిన్నారెడ్డి మహిళా డిగ్రీ కళాశాల సమీపంలోని మహిళ యోగా కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయకునికి పూజలు చేశారు. నిరంజన్‌రెడ్డి హనుమాన్ టెకిడీలోని బాలాంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడికి పూజలు చేశారు. నిరంజన్‌రెడ్డి వెంట మున్సిపల్ చైర్మన్‌పి. రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు వాకిటీశ్రీధర్, సుజాత, పద్మ, భువనేశ్వరీలతో పాటు బండారు క్రిష్ణ, శేఖర్‌యాదవ్,పూరిసురేష్‌శెట్టి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలనే ప్రతిష్టించాలని మున్సిపల్ చైర్మన్ రమేష్‌గౌడ్ అన్నారు. సాయి గణపతి పూజా స్టోర్స్ నిర్వహకులు ముత్తు క్రిష్ణ గురుస్వామి ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాలను రమేష్‌గౌడ్, కౌన్సిలర్‌లు వాకిటీశ్రీధర్, లక్ష్మినారాయణ, ఉంగ్లం తిరుమల్‌లు శుక్రవారం ఉచితంగాపంపిణీ చేశారు.

వనపర్తి అర్బన్‌లో....

జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో వినాయకుని ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. జిల్లాకేంద్రం ఏర్పడ్డతర్వాత జిల్లాలో మొదటి సారి గణేష్ ఉత్సవాలు జరుపుకుంటున్న జిల్లా ప్రజలందరికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, కుమారస్వామి, జంగంసూరి, మహేందర్,పట్టణ కన్వీనర్ పరుశురాం, మహేష్, బుడ్డన్న, సంతోష్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వినాయకులను పంపిణీ చేస్తున్నరమేష్‌గౌడ్, వాకిటీశ్రీధర్

టీడీపీ ఆధ్వర్యంలో...

జిల్లా కేంద్రంలోని సాయి పూజస్టోర్ నిర్వహకులు ముత్తుగురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీచేశారు. టీడీపీ కౌన్సిలర్లునందిమళ్ల శారద, ఉంగ్లం తిరుమల్, టీడీపీ పట్టణ అధ్యక్షులు నందిమళ్ల అశోక్ చేతుల మీదుగా ప్రజలకు విగ్రహాలను అందజేశారు.

వనపర్తి వ్యవసాయం...

మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. వినాయకుని ఉండ్రాలతో తయారు చేసిన పాయసం నైవేధ్యంగా సమర్పించారు. ప్రజలు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.

ఖిల్లాఘనపురంలో...

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వినాయక చవితిని యువకులు, గ్రామస్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేకంగా ఉండ్రాల పాయసం నైవేధ్యంగా పెట్టి విఘ్నాలను తొలగించాలంటూ భక్తులు మొక్కుకున్నారు.



వనపర్తిలోని హనుమాన్ టెకిడీలో ఉన్న బాలహనుమాన్ గుడిలో మట్టి విగ్రహానికి పూజలుచేస్తున్న నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేటలో....

మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో శుక్రవారం వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. యువకులు వారివారి కాలనీలలో భారీ గణనాథులను ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఏదుల, గోపాల్‌పేట, రేవల్లి గ్రామాలలోని యువకులకు గణపతి ఏర్పాటు కోసం ఎన్‌టీఆర్ చారిట్రబల్ ట్రస్టు చైర్మన్ నాగంతిరుపతిరెడ్డి విరాళాలను అందజేశారు. గ్రామాల యువకులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే రావుల

వనపర్తి సాంస్కృతికం: వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి వినాయక ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.నందిమళ్ల శారద, ఉంగ్లంతిరుమల్‌తోపాటు పట్టణ టీడీపీ అధ్యక్షులు నందిమళ్ల అశోక్, సీనియర్ టీడీపీ నాయకులు అచ్యుతరామారావు, నందిమళ్లరమేష్, ఎల్‌ఐసీ కృష్ణ, కాగితాల గిరి, పరుశురాం పాల్గొన్నారు.

సినిమా గైడ్



బృందావన్	: గౌతమ్‌నందా
శ్రీరామ	: జయజానకీ నాయక
శ్రీనివాస	: ఫిదా
శ్రీవెంకటేశ్వర	: నేనేరాజునేనుమంత్రి
శ్రీరంగ	: లై

వనపర్తిలో కూరగాయల ధరలు

టమాట	40	పచ్చిమిర్చి	40
కారకకాయ	40	ఉల్లిగడ్డ	30
ఆలుగడ్డ	20	బెండకాయ	40
క్యారెట్	80	క్యాబేజీ	30
బీన్స్	80	బీరకాయ	40
బీట్‌రూట్	40	క్యాప్సికం	60
చెవులకాయ	30	దొండకాయ	30
వంకాయ	40	క్యాలిఫ్లవర్	40

వనపర్తి గ్యాస్ సమాచారం

వెంకటేశ్వర	94401 56789
సాయి గాయత్రి	08545-232235
శ్రీబాలాజీ భారత్	08545-230024

వనపర్తి మండలం

తహసీల్దార్	- 9000101531
ఎంపీడీవో	- 8008901099
వ్యవసాయాధికారి	- 7288894325
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	- 9100121978
పీఆర్‌ఏఈ	- 9052818476
ఐబీ ఏఈ	- 9701375942
పశువైద్యాధికారి	- 7702771430
ఎస్సై	- 9440904757
ఏపీవో	- 7095505100
ఏపీఎం	- 8790990879
ఎంఈవో	- 9550414427

ఘనంగా నారాయణగురు 162వ జయంతి

వనపర్తిటౌన్: సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త నారాయణ గురు 16వ జయంతిని జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విజేత డిగ్రీ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జేఏసీ చైర్మన్ వేణుగోపాల్, కన్వీనర్ రాజారాంప్రకాష్‌లు మాట్లాడుతూ మనుషులందరిది ఒకేకులం, ఒకే మతం, ఒకే దేవుడంటూ ప్రబోదించిన మహానీయుడని కొనియాడారు. పీడీఎస్‌యూ నాయకులు పవన్‌కుమార్, నాగరాజు, విజేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాములు, అధ్యాపకులు శ్రీధర్, ఉదయ్‌కుమార్, రాంమోహన్, అబ్బాస్, కరుణాకర్‌లు విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన రావుల

వనపర్తి అర్బన్: వినాయక చవితి రోజు మొక్కజొన్న కంకుల కోసం వెళ్లి విద్యుత్‌ఘాతంలో చనిపోయిన శ్రీకాంత్, కిషోర్ విద్యార్థుల తల్లిదండ్రులను శనివారం పొలిటీ బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. బాధితుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అలాగే ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీడీపీ సీనియర్ నాయకులు రెహ్మాన్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. టీడీపీ జిల్లా కన్వీనర్ రాములు, జడ్పీటీసీ వెంకటయ్య యాదవ్, కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, పట్టణ అధ్యక్షుడు నందిమళ్ల అశోక్, టీడీపీ నాయకులు కాగితాల గిరి, జమల్, నందిమళ్ల రమేష్, ఎల్‌ఐసీ కృష్ణ, యాదవ్ సంఘం సభ్యులు ఆవుల శ్రీను, ఏర్పుల చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకోసం పోలీసుల కవాతు

వనపర్తి క్రైం: గణేష్ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాకేంద్రంలో శనివారం 160 మంది పోలీసులతో కవాతు నిర్వహించారు.



కవాతు చేస్తున్న పోలీసులు

బాలుర కళాశాల నుంచి పుర వీధులగుండా రాజీవ్‌చౌరస్తా, బస్టాండ్, రామాలయం, పాతబజార్, శంకర్‌గంజ్, అంబేద్కర్‌చౌరస్తా మీదుగార్యాలీ చేశారు. అంతకు ముందు ర్యాలీని పట్టణసీఐవెంకటేశ్వర్లు, ఆర్‌ఐ శంకర్ ర్యాలీని ప్రారంభించారు. గణేష్, బక్రీద్ వరుసగాపండుగల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకై, ప్రజలలో మార్పుకోసం కవాతు నిర్వహించినట్లు సీఐలు తెలిపారు.ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వనపర్తిలో భారీ వర్షం..జనాలలో హర్షం

● జిల్లాలోని 6 మండలాలలో మోస్తరుగా కురిసిన వాన
● అత్యధికంగా వనపర్తిలో 4 సెంటీ మీటర్లు

వనపర్తి: ఎట్టకేలకు వినాయకచవితి రోజు వరుణుడు కనికరించడంతో వనపర్తిలో భారీ వర్షం కురిసింది. ఈ ఏడాది వనపర్తి మండలంలో అత్యధికంగా 4 సెటీమీటర్ల వాన కురవడం ఇదే మొదటిసారి కావడం విశేషం. జిల్లాలోని సగం మండలాలలో ఓ మోస్తరు వర్షం పడడంతో రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు దట్టమైన మేఘాలు కమ్ముకొని దాదాపు రెండుగంటలపాటు జిల్లా కేంద్రంలో ఏకదాటిగా వాన కురిసింది. వనపర్తి మండలంలో 4 సె.మీ, పెద్దమందడి - 33.5 మి.మీ, ఘణపురం - 25.5, కొత్తకోట - 21.8, గోపాల్‌పేట - 20.5, మదనాపురం - 20.2, రేవల్లి - 13.0, శ్రీరంగాపురం - 9.5, పెబ్బేరు - 5.5, అమరచింత - 5.3, వీపనగండ్ల - 4.8 మిల్లీమీటర్ల వర్షం నమోదయింది. ఆత్మకూరు, పాన్‌గల్ మండలాలలో మాత్రం వాన కురవలేదు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

●రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి

వనపర్తి వ్యవసాయం: ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలోని లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శంకర్‌నాయక్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాణిక్యం, ఎంపీటీసీ నరసింహగౌడ్, కౌన్సిలర్ వాకిటిశ్రీధర్, టీఆర్ఎస్ నాయకులు రాములుయాదవ్, వెంకట్రావు, గ్రామ టీఆర్ఎస్ నాయకులు లక్ష్మికాంతరెడ్డి, దైవాదీనం, భాస్కర్‌రెడ్డి, రమేష్, రాజేష్, శ్రీను పాల్గొన్నారు.



లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేస్తున్న నిరంజన్‌రెడ్డి

రబీకి విత్తనాలు సిద్ధం

వనపర్తి వ్యవసాయం: రబీకి విత్తనాలు సిద్ధంగా ఉంచామని, ఒక నెల ముందుగానే రైతులు సాగు ప్రారంభించాల్సిన అవసరం ఉందని జిల్లా వ్యవసాయాధికారిని సుజాత, సహకార శాఖ అధికారి శంకరాచారిలు చెప్పారు. శనివారం వారు వనపర్తి మండల వ్యవసాయ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల చివరికల్లా వరిసాగు పూర్తి కానుందని, సెప్టెంబర్ మొదటివారం నుంచే రబీ సీజన్ కింద వేరుశనగ,శనగ పంటలు సాగు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టర్ కృషి వల్ల సబ్సిడీ పెరిగిందన్నారు. వేరుశనగపై 33 శాతంనుంచి 40 శాతానికి సబ్సిడీ పెంచడం జరిగిందన్నారు. జిల్లాకు 44,250 క్వింటాళ్ల వేరుశనగ, 3వేల 100 క్వింటాళ్ల శనగ మంజూరైనట్లు వెల్లడించారు. ఏడీఏ పూర్ణచంద్రారెడ్డి పాల్గొన్నారు.

29న జానపద దినోత్సవం

వనపర్తి కలెక్టరేట్: ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురష్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ నెల 28న నిర్వహించనున్న జానపద జాతరను ఈ నెల 29కి మార్చినట్లు కలెక్టర్ శ్వేతామహంతి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో బతుకమ్మ, బోనాలు, డప్పు, కోలాటం, చెక్క భజన, తోలు బొమ్మలాట, భజన తదితర కార్యక్రములు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటున్నాను...

● సతీష్ యాదవ్, 21వ వార్డు కౌన్సిలర్



వనపర్తివిద్యావిభాగం: పట్టణంలోని 21వవార్డు అభివృద్ధికై కృషి చేస్తామని, ఎప్పటికప్పుడు అందు బాటులో ఉంటున్నానని కౌన్సిలర్ సతీష్ యాదవ్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

పారిశుధ్య సమస్యలు ఉన్నాయా

వార్డులో ప్రధానంగా నూతనంగా ఏర్పడిన కాలనీలో డ్రైనేజీలు లేనందువలన కొద్దిగా ఇబ్బందులు ఉన్నాయి. అలాగే రోడ్లు కొన్ని చోట్ల లేనందువల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. వీటి గురించి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

ఎన్ని నిధులు మంజూరయ్యాయి

వార్డుకు కోటి రూపాయలకు పైగా సీసీ రోడ్లకు, డ్రైనేజీలకు నిధులు మంజూరయ్యాయి.

ఎన్ని బోర్లు వేయించారు

వార్డులో ఇప్పటి వరకు ఆరు బోర్లు వేయించాం. అందులో నాలుగు మాత్రమే పనిచేస్తున్నాయి.

ఎన్ని రోజులకు శుభ్రం చేస్తున్నారు

వారానికి ఒకసారి కామాటీ వచ్చి శుభ్రం చేస్తున్నాడు. దీనివల్ల కొంత వరకు ఇబ్బందిగా ఉంది.

వార్డులో డ్రైనేజీల సమస్య ఉందా

డ్రైనేజీ సమస్య ఉంది. అయితే ప్రధానంగా జంగిడీ పురం అయిజయ్య కాలనీలో నూతనంగా ఏర్పడ్డాయి కాబట్టి అక్కడ డ్రైనేజీ సమస్య అధికంగా ఉంది.

రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wrist-watch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి


i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood, hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలలో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్ లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్ తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్ లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్ చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్ లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్ లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, ఆరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్ ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్ సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శతజయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్ట్‌లాండ్ సిమెంట్, ఫ్లెయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా



వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● దృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్ గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్ట్‌లాండ్ సిమెంట్ ● ఫ్లెయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లను టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

